# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :249 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 10-12-2024 | పేజీలు:4 వెల: 2.00


## విరాళం దాతలకు సంవత్సరానికి మూడుసార్లు వీఐపీ బ్రేక్ దర్శనాలు

తిరుమల,డిసెంబర్9:ఆనంద నిలయం అనంత స్వర్ణమయం పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు వీఐపీ బ్రేక్ (జనరల్) దర్శనాలను ఇవ్వాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. 2008లో టీటీడీ సంకల్పించిన ఈ పథకాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిపివేశారు. అప్పట్లో ఈ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతర దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అర్చనానంతర దర్శనానికి బదులుగా గరిష్టంగా 5గురు కుటుంబ సభ్యులకు సంవత్సరానికి 3 రోజులు వీఐపీ బ్రేక్ జనరల్ దర్శనాలకు అనుమతి ఇవ్వాలని, రూ. 2,500 టారిఫ్‌లో సంవత్సరానికి 3 రోజులు వసతి , సంవత్సరానికి ఒకసారి 20 చిన్న లడ్డూలు ప్రసాదంగా అందించాలని నిర్ణయించింది. దాతల దర్శన సమయంలో సంవత్సరానికి ఒకసారి బహుమానంగా ఒక దుపట్టా, ఒక బ్లౌజ్, మొదటిసారి దర్శన సమయంలో 5 గ్రాముల బంగారు డాలర్, 50-గ్రాముల వెండి నాణెం బహుమానంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. సంవత్సరానికి ఒకసారి పది మహాప్రసాదం ప్యాకెట్లు, విరాళం పాస్‌బుక్ జారీ చేసిన తేదీ నుంచి 25 సంవత్సరాల పాటు ఈ సేవలు అందుతాయని స్పష్టం చేసింది.

## ఆశా వర్కర్లపై పోలీసుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం : హరీశ్‌రావు

హైదరాబాద్ : కోఠి డీఎంఈ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగిన ఆశా వర్కర్ల పట్ల పోలీసులు అసభ్యంగా ప్రవర్తించిన సంగతి తెలిసిందే. ఆశా వర్కర్ల కొంగులు లాగుతూ.. తాకరాని చోట తాకుతూ అసభ్యంగా ప్రవర్తించారు. అంతేకాకుండా ఆశాలపై చేయి చేసుకున్నారు పోలీసులు. ఈ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు.ఒకవైపు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేస్తున్నమని గొప్పలు చెబుతూ, మరో వైపు క్షేత్రస్థాయిలో విశిష్ట సేవలందించే ఆశా తల్లులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్ల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అభయహస్తం మేనిఫెస్టో పేజీ నెంబర్ 26లో హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ అమలు చేయాలంటూ ఆశా అక్కా చెల్లెళ్లు రోడ్డెక్కితే పోలీసులతో ఇష్టారీతిన కొట్టించడం దుర్మార్గం అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు సేవలందించే ఆశా వర్కర్లకు నిరసించే హక్కు లేదా? సమస్యలు పరిష్కరించాలని అడిగే స్వేచ్ఛ లేదా? తెలంగాణ ఏర్పాటుకు మందు ఆశాల గౌరవ వేతనం రూ. 1500 మాత్రమే ఉంటే,



కేసీఆర్ రూ. 10 వేలకు పెంచి వారి సేవలను గుర్తించారు, వారిని గౌరవించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీ నెరవేర్చలేదు. ప్రశ్నిస్తే పోలీసులతో పళ్లూడగొట్టించే దుర్మార్గ వైఖరిని అవలంబిస్తూ, ఆశాల ఆశలపై నీళ్లు చల్లుతుండటం సిగ్గుచేటు అని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## నోయిడా ఎయిర్‌పోర్ట్‌లో రన్‌వేపై విజయవంతంగా విమానం ల్యాండింగ్..!

నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేపై తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. సోమవారం మధ్యాహ్నం 1.31 గంటల సమయంలో ఎయిర్‌పోర్ట్‌లోని రన్‌వేపై విమానాన్ని ల్యాండ్ చేసిన చరిత్ర సృష్టించింది. ఢిల్లీ నుంచి తొలి వాణిజ్య విమానం కేవలం పది నిమిషాల్లోనే నోయిడా ఎయిర్‌పోర్ట్‌లోని ఫ్లయింగ్ జోన్‌కు చేరుకున్నది. ఒకటిన్నర గంటల పాటు విమానాశ్రయం చుట్టూ చక్కర్లు కొట్టింది. సక్సెస్‌ఫుల్‌గా ఫ్లైట్ ల్యాండింగ్‌తో రెండున్నర దశాబ్దాల ప్రయత్నాల తర్వాత విమానాశ్రయ చరిత్రలో మరో విజయం నమోదైంది. ఈ సందర్భంగా విమానానికి వాటర్ కెనన్‌లతో సెల్యూట్ చేశారు.ఇండిగోకు చెందిన ఏ320 విమానం రన్‌వేపై విజయవంతంగా ల్యాండ్ అయిన సందర్భంలో ప్రభుత్వ సీనియర్ అధికారులతో పాటు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి సైతం ఉన్నారు. నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రన్‌వే ట్రయల్‌కు డీజీసీఏ డిసెంబర్ 15 వరకు డెడ్‌లైన్ విధించింది. అంతకు ముందు ట్రయల్ రన్‌కు నవంబర్ 30న నిర్ణయించగా.. డీజీసీఏ తనిఖీల నేపథ్యంలో గడువును పొడిగించారు. విమానాశ్రయంలో క్యాట్-1, క్యాట్-3 డివైజెస్‌ను అమర్చారు. దాంతో పొగమంచులో విమానం ఎత్తు, విజిబులిటీ గురించిన సమాచారాన్ని అందిస్తాయి. ఎయిర్‌పోర్ట్‌లో ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ సైతం ఇన్‌స్టాల్ చేశారు. విమానం బీచ్ కింగ్ ఎయిర్ 360 ఈఆర్ ద్వారా అక్టోబర్ 10 నుంచి 14 వరకు పరీక్షించారు. దట్టమైన పొగమంచు, చీకట్లో కూడా విమానాలను ల్యాండ్ సులభంగా చేసేందుకు వీలుంటుంది.విమానాశ్రయంలో 3900 మీటర్ల పొడవు, 60 మీటర్ల వెడెల్పుతో తొలి రన్‌వే పూర్తయ్యింది. రన్‌వేపై మార్కింగ్, లైటింగ్ పనులు పూర్తయ్యాయి. నోయిడా విమానాశ్రయం తొలి దశలో 1,334 హెక్టార్లలో నిర్మిస్తున్నారు. సంవత్సరానికి 1.2కోట్ల మంది ఇక్కడి నుంచి రాకపోకలు సాగించేందుకు అవకాశం ఉంటుంది. అయితే, ఈ విమానాశ్రయాన్ని నాలుగు దశల్లో విస్తరిస్తారు. 2050 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 7కోట్ల మంది సేవలు అందిస్తుంది. త్వరలోనే ఈ ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 6వ తేదీ తర్వాత విమాన సర్వీస్‌ల బుకింగ్స్ మొదలవనున్నాయి. ఏప్రిల్ 17 నాటికి ఎయిర్‌పోర్ట్ నుంచి వాణిజ్య విమానాలు ప్రారంభమవుతాయి.

## కారులో చెలరేగిన మంటలు.. నడిరోడ్డుపై బుగ్గిబుగ్గి..

ఈ మధ్య కాలంలో రోడ్లపై పరుగులు పెడుతుండగానే వాహనాల్లో మంటలు చెలరేగుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. బస్సులు, కార్లు, బైకులు అన్న తేడా లేకుండా అన్ని రకాల వాహనాలు ఇలాంటి అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్నాయి. కొన్ని ఘటనల్లో భారీగా ప్రాణ నష్టం కూడా జరిగింది. మెజారిటీ ఘటనల్లో మాత్రం ప్రాణ నష్టం తప్పింది. తాజాగా అలాంటిదే మరో ఘటన చోటుచేసుకుంది.

%రోడ్డుపై రయ్యిమని దూసుకెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే కారును ఆపేసి బయటికి పరుగులు తీశాడు. ఆ తర్వాత మంటలు మరింత చెలరేగడంతో కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని జోగేశ్వరీ బ్రిడ్జిపై ఈ



ఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

## గ్రూప్-2 హాల్ టికెట్‌పై అభ్యర్థి ఫొటో తప్పనిసరి

హైదరాబాద్ : ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-2 ఎగ్జామ్స్‌కు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ రెండు రోజుల్లో రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్లపై పాస్ పోర్ట్ సైజ్ ఫొటోను అతికించుకోవాలి. లేని యెడల సదరు అభ్యర్థిని పరీక్షకు అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.

అభ్యర్థులు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్‌ను మాత్రమే వినియోగించాలని సూచించారు. ఇక ప్రభుత్వంచే జారీ చేయబడ్డ గుర్తింపు కార్డును పరీక్షా కేంద్రం వద్ద చూపిస్తేనే అనుమతించనున్నారు. పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ, ఆధార్ కార్డు, గవర్నమెంట్ ఎంప్లాయ్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్‌ను గుర్తింపు కార్డు కింద పరిగణించనున్నారు.

ఇక ఉదయం సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్‌కు 1.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మార్నింగ్ సెషన్‌కు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్‌కు 2.30 గంటలకు



పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేయనున్నారు. అంటే పరీక్ష ప్రారంభానికి అర గంట ముందే గేట్లు క్లోజ్ చేయనున్నారు. ఆ తర్వాత ఎవరికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు.

క్యాలికులేటర్స్, పేజర్స్, సెల్ ఫోన్స్, ట్యాబ్లెట్స్, పెన్ డ్రైవ్‌లు, సెల్ ఫోన్స్, బ్లూ టూత్ డివైజెస్, వాచ్, మ్యాథమేటికల్ టేబుల్స్, లాగ్ బుక్స్, లాగ్ టేబుల్స్, వాలెట్స్, హ్యాండ్ బ్యాగ్స్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, జ్యువెలరీ(మంగళసూత్రం, గాజులకు అనుమతి ఉంది) వంటి వస్తువులకు అనుమతి లేదు. షూ ధరించిన అభ్యర్థులకు అనుమతి లేదు.

## ఇంట్లో పేలుడు.. ముగ్గురు మృతి, పలువురికి గాయాలు

కోల్‌కతా: ఒక ఇంట్లో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు. పలువురు గాయపడ్డారు. ఆ ఇంట్లో బాంబులు తయారు చేస్తుండగా ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రాత్రి ఖయర్తాలా ప్రాంతంలోని ఒక ఇంట్లో దేశీయ బాంబులు పేలాయి. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. రాత్రి వేళ పేలుడు శబ్దం విని స్థానికులు భయాందోళన చెందారు. %కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ పేలుడులో ముగ్గురు మరణించగా పలువురు గాయపడినట్లు తెలిపారు. మృతులను మామున్ మొల్లా, సకీరుల్ సర్కార్, ముస్తాకిన్ షేక్‌గా గుర్తించినట్లు చెప్పారు. మామున్ మొల్లా ఇంట్లో దేశీయ



బాంబులు తయారు చేస్తున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాంబులు పేలడంతో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు భావిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏకాభిప్రాయం ద్వారా 'ఇండియా బ్లాక్' లీడర్‌ను ఎన్నుకుంటాం: తేజస్వీ యాదవ్

పాట్నా: ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ లీడర్‌ను ఏకాభిప్రాయం ద్వారా ఎన్నుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీతో సహా కూటమికి చెందిన ఏ సీనియర్ నాయకుడైనా నాయకత్వం వహించడం పట్ల తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో 'ఇండియా' బ్లాక్ కూటమికి కాంగ్రెస్ నాయకత్వంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. కూటమిని లీడ్ చేసేందుకు కొత్త సారథి కావాలని ఆశిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో తేజస్వీ యాదవ్ మీడియాతో మాట్లాడారు. 'కూటమికి మమతా బెనర్జీ నాయకత్వం వహించడంలో మాకు ఎలాంటి సమస్య లేదు. కానీ బీజేపీ వ్యతిరేక కూటమిలో చాలా మంది సీనియర్ రాజకీయ నాయకులున్నారన్నది గుర్తించుకోవాలి. కూటమి నేతను ఎన్నుకోవడంపై కలిసి కూర్చుని సమిష్టి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే అన్ని పార్టీల ఏకాభిప్రాయం ద్వారానే ఇది జరుగుతుంది' అని అన్నారు.

మరోవైపు 'ఇండియా' కూటమికి నేతృత్వం వహించడంపై టీఎంసీ అధినేత్రి



మమతా బెనర్జీ ఆసక్తి చూపారు. బెంగాల్ సీఎం పదవిని నిర్వహిస్తూనే 'ఇండియా' బ్లాక్ బాధ్యతలను కూడా చేపట్టగలనని అన్నారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ కూడా దీనికి మద్దతిచ్చారు. మమతా బెనర్జీ సమర్థురాలని, 'ఇండియా' బ్లాక్‌కు నేతృత్వం వహించే హక్కు ఆమెకు ఉందని అన్నారు.

## రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ..

ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడు రాష్ట్రాలకు సంబంధించి అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది .ఆంధ్రప్రదేశ్, హర్యాణా, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించి అభ్యర్థులను కమలం పార్టీ సోమవారం ప్రకటించింది. ఏపీ నుంచి ఆర్. కృష్ణయ్య కు అవకాశం కల్పించింది. గతంలో వైసీపీ నుంచి ఆయన రాజ్యసభకు ఎన్నికై ఇటీవలే రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు బీజేపీ తరఫున పెద్దల సభకు ఆయనకు అవకాశం వచ్చింది. ఇక హర్యాణా నుంచి రేఖా శర్మ, ఒడిశానుంచి సుజీత్ కుమార్‌ను అభ్యర్థులుగా ప్రకటించింది.దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు రాజ్యసభ స్థానాలకు డిసెంబర్ 20న ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు స్థానాలు, ఒడిశా, పశ్చిమబెంగాల్, హర్యానాలో ఒక్కో స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. నామినేషన్ల స్వీకరణకు



రేపు (డిసెంబర్ 10) చివరి గడువు. ఇక 11వ తేదీ స్క్రూటినీ, 13 వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. డిసెంబర్ 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుంది. అదేరోజు సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్ ప్రారంభించి తుది ఫలితాలను ప్రకటిస్తారు.

## ఫిబ్రవరి 19 నుంచి శ్రీశైలం మల్లన్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

20025 ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాలకు శ్రీశైలం దేవస్థానం ఏర్పాట్లు చేస్తున్నది. ఇందులో భాగంగా ఏర్పాట్లపై ఈవో సంబంధిత అధికారులతో కలిసి కైలాసద్వారం, హఠకేశ్వరం, క్యూకాంప్లెక్స్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అటవీశాఖ సహకారంతో భీమునికొలను మెట్లమార్గం, కైలాస ద్వారం వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులు వీలైనంత చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. రహదారి గ్రావెల్ పనులు సైతం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కైలాసద్వారం వద్ద చలువపందిళ్లు, తాత్కాలిక షెడ్లు, మంచినీటి వసతి, తాత్కాలిక విద్యుద్దీకరణ తదితర ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేయాలన్నారు.

%ఫిబ్రవరి 19న ఉత్సవాలు మొదలవునున్నా.. పాదయాత్రగా వచ్చే భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి వస్తారన్నారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి తొలివారం వరకే పనులన్నీ పూర్తవ్వాలని చెప్పారు. అలాగే అన్నదానం చేసే భక్తబృందాలకు దేవస్థానం తరఫున సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అక్కడ దాతలు అన్నదానాన్ని ప్రారంభించే వరకు భక్తుల రద్దీ మేరకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టాలని సూచించారు. ఉత్సవం జరిగే రోజుల్లో ఆయా ప్రదేశాల్లో పరిశుభ్రత, పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. ఉత్సవాల సమయంలో వైద్యారోగ్యశాఖ సమన్వయంతో వైద్య శిబిరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హఠకేశ్వరం ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలోని ఉద్యానవనంలో దేవతా మొక్కలు



నాటాలని ఆదేశించారు.%ఆ తర్వాత క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లను పరిశీలించారు, కంపార్ట్‌మెంట్లలో ఫ్లోరింగ్‌లో ఎలాంటి పగుళ్లు లేకుండా చూడాలని.. అవసరమైన చోట్ల మరమ్మతులు చేయాలని ఆదేశించారు. క్యూకాంప్లెక్సులో మరిన్ని శౌచాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎప్పటికప్పుడు నీరు సరఫరా జరగేలా చూడాలని చెప్పారు. ఇక శ్రీశైలం దేవస్థానం ప్రసారం చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను తిలకించేందుకు వీలుగా క్యూ కాంప్లెక్స్‌లలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. క్యూ కాంప్లెక్స్‌లో తొక్కిసలాట జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసుల సహాయ సహకారాలు తీసుకోవాలని చెప్పారు. ఈవో వెంట ఎఫ్ఆర్‌వో సుభాష్‌రెడ్డితో పాటు దేవస్థానం అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా రాహుల్ నర్వేకర్ ఏకగ్రీవ ఎన్నిక

ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే రాహుల్ నర్వేకర్ ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి ఆయన ఆ పదవికి ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం ఆయన ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీలు అజిత్ పవార్, ఏకనాథ్ షిండే, ఇతర బీజేపీ నేతలు ఆయనకు సపోర్టు ఇచ్చారు. స్పీకర్ పోస్టు కోసం మహా వికాశ్ అగాధీ కూటమి నామినేషన్ దరఖాస్తు చేయలేదు.

ప్రతిపక్ష నేత ఎన్నిక అంశంలో స్పీకర్ నర్వేకర్ పాత్రపై అందరి దృష్టి ఉన్నది. అసెంబ్లీలో ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీకి 10 శాతం కన్నా తక్కువ సీట్లు ఉన్నాయి. దీంతో ప్రతిపక్ష నేత హోదాను ఇస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జూలై 2022లో తొలిసారి నర్వేకర్ స్పీకర్‌గా నియమితుడయ్యారు. శివసేన ఎమ్మెల్యేలు అనర్హత పిటీషన్లు దాఖలు చేసిన సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

తాజాగా ముగిసిన మహా అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి 288 సీట్లలో 230 సీట్లు దక్కాయి. మహా వికాశ్ అగాధికి 46 సీట్లు వచ్చాయి.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు 16వ తేదీకి వాయిదా

హైదరాబాద్ : తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటనపై సభ్యులు మాట్లాడిన తర్వాత సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు.అయితే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు నిప్పులు చెరిగారు. అక్రమ అరెస్టులపై మండిపడ్డారు.అదానీ - రేవంత్ దోస్తానాపై ప్రశ్నిస్తామనే భయంతోనే తమను అడ్డుకుంటున్నారని, సభకు రానివ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.

## ఆశా వర్కర్ల మీద చేయి చేసుకున్న పోలీసులు..

హైదరాబాద్ : హైదరాబాద్ కోఠి డీఎంఈ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లిపోయింది. ఆమెను పోలీసులు అసభ్యకర పదజాలంతో దూషించారు.

సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

## సంపాదకీయం

మంగళవారం 10-12-2024

# 30 ఏళ్లలో 4 లక్షల రైతు ఆత్మహత్యలు

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశం లో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకు న్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును ఈ నివేదిక సోదా హరణంగా వివరించింది. అన్నదాతలే గోసతీస్తుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మి కుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. గత నెల రెండవ తేదీన పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక షాకింగ్ విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికు ల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగు లుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరపున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం. ఇది ఏదో రూపంలో కొనసాగుతున్న వెట్టిచాకిరీకి నిదర్శనం.మ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగం దేశ వ్యాప్త ఆందోళనకు తిరిగి సిద్ధమౌతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది. కొన్ని సంవత్సరాలుగా రైతాంగం ఏదైతే చెబుతుందో దాదాపుగా అవే అంశాలు అంతే తీవ్రతతో ఈ నివేదికలోనూ కనిపించడం క్షేత్రస్థాయిలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం రైతుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలి. సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిన, రైతాంగం ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరకు చట్టబద్దత, రుణ మాఫీ వంటి చర్యలకు తక్షణం శ్రీకారం చుట్టాలి.

# 10 ఏండ్ల పద్మవ్యూహాన్ని ఏడాదిలో ఛేదించాడు.!

హైదరాబాద్,కాంగ్రెస్ పాలనకు ఏడాది. మరి తొలి ఏడాది ఎలా గడిచింది? జనం ఎక్స్ పెక్టేషన్స్ కు రేవంత్ ప్రభుత్వం రీచ్ అయిందా? గత పదేళ్ల బీఆర్ఎస్ ఏలుబడికి, కాంగ్రెస్ తొలి ఏడాది పాలనకు క్లియర్ కట్ డిఫరెన్స్ కనిపించిందా? అభివృద్ధి, సంక్షేమం జాయింట్ గా దూసుకెళ్లాయా? చేసే పనిలో నిజాయితీ, నిబద్ధత, తీసుకునే నిర్ణయాల్లో జాగ్రత్త ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలి ఏడాది గడిచింది. సాహసోపేత నిర్ణయాలు, సంక్షోభాలను పటిష్ట వ్యూహాలతో పరిష్కరించుకోవడం, ఏదైనా నిర్ణయం తీసుకుంటే అందరి అభిప్రాయాలను తీసుకోవడం, అందరికీ నచ్చే.. అందరూ మెచ్చే నిర్ణయాలను అమలు చేయడం ఏడాది పాలనలో హైలెట్. ఎందుకంటే తెలంగాణ తొలి రెండు టర్మ్ లలో ఏదైతే మిస్ అయిందో.. వాటికి ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగింది. ప్రజా సంక్షేమం, హామీల అమలు దిశగా అడుగులు పడ్డాయి.

రూ. 3541 కోట్లు మహిళలకు ఆదా

2023 డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజా ప్రభుత్వం తెలంగాణలో కొలువుదీరింది. తొలిరోజు ఆరు గ్యారెంటీలపై సంతకాలు, ప్రొఫెసర్ జయశంకర్ స్వస్థలాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటించడం, దివ్యాంగురాలికి ఉద్యోగం ఇలాంటి వాటితో మొదలైంది. ఆ తర్వాత రెండు రోజులకే డిసెంబర్ 9న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా మహిళా సాధికారత కోసం మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ స్కీం ప్రారంభమైన నాటి నుంచి నవంబర్ మూడో తేదీ వరకు 3541 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకున్నారు. అటు ఫిబ్రవరి 27, 2024న 500కే ఫ్రీ సిలిండర్ పథకాన్ని ప్రారంభించగా, 46 లక్షల కుటుంబాలకు లబ్ధి జరుగుతోంది. మరోవైపు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. 90 లక్షల కుటుంబాలకు 1672 విభిన్న ప్యాకేజీలు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇంకో హామీ 200 యూనిట్ల దాకా గృహజ్యోతి. ఈ స్కీం కింద 49 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.

ఇందిరమ్మ ఇండ్లకు రూ. 22,500 కోట్లు

పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఈ ఏడాది మార్చి 11న సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ ఆర్థిక సంవత్సరం 22,500 కోట్ల వ్యయంతో 4,50,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు ఇస్తామన్నారు. ఇందుకోసం తాజాగా యాప్ కూడా అందుబాటులోకి తెచ్చారు. అత్యంత నిరుపేదలకే తొలుత ప్రయోజనం కలగబోతోంది. గతంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య కనెక్షన్ కట్ అన్నట్లు వ్యవహారం ఉండేది. సమస్యలు చెప్పుకునే పరిస్థితి ఉండేది కాదు. నాటి ప్రగతి భవన్ లోకి ఎవరికీ పర్మిషన్ ఉండేది కాదు. కానీ ప్రజా ప్రభుత్వంలో మాత్రం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రగతి భవన్ ముళ్ల కంచెలు తొలగించి, మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ గా మార్చారు.

6 గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ

ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించేందుకు ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులు గతేడాది డిసెంబర్ 28 నుంచి ఈ ఏడాది జనవరి 7 వరకు స్వీకరించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు సకాలంలో సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. వీటి కోసం ఓ పోర్టల్ ఏర్పాటు చేశారు. ఇక సంక్షేమంలో విషయంలో కీలకమైంది రైతుల కోసం చేపట్టిన కార్యక్రమాలు. రైతు రుణమాఫీని చాలా ప్రాధాన్య అంశంగా తీసుకుని తొలి ఏడాదిలోనే రైతుల్ని రుణాల నుంచి విముక్తి చేయించారు. ఎందుకంటే గత ప్రభుత్వ హయాంలో రుణాలు టైంకు మాఫీ కాక వాటి వడ్డీ భారం కూడా రైతులపై పడింది. కానీ ఈ ప్రభుత్వం మాత్రం అలాంటి పరిస్థితి రాకూడదని రుణమాఫీకి 21 వేల కోట్లను తొలి ఏడాదిలోనే కేటాయించి దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా రికార్డు సృష్టించింది రేవంత్ ప్రభుత్వం.

సన్నధాన్యంపై రూ. 500 బోనస్ జమ

రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతుల సంక్షేమం కోసం కోదండరెడ్డి చైర్మన్ గా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ను ఏర్పాటు చేశారు. రైతు వేదికలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు పంపిణీ చేశారు. అటు పంటల బీమా గతంలో లేక చాలా సందర్భాల్లో రైతులు నష్టపోయారు. కానీ ఇప్పుడు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో రాష్ట్రం చేరింది. ఈ పథకం క్రింద రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియం కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. అటు రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసే సన్న ధాన్యానికి ప్రతి క్వింటాకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుంది. ధాన్యంలో తేమ, తాలుతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేశారు. అధునాతన డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో IASను ప్రత్యేక అధికారిగా నియమించింది. సో సంక్షేమంలో ఎక్కడా లెక్క తగ్గకుండా డీల్ చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.

150 ఎకరాల్లో రూ. 100 కోట్లు కేటాయింపు

విద్య, వైద్యం, మౌలిక వసతులు ఏ రాష్ట్ర అభివృద్ధికైనా కీలకం. సో తెలంగాణలో కూడా సీఎం రేవంత్, విద్య వైద్యం, అభివృద్ధి కోసం కొత్త కార్యక్రమాలను చేపట్టారు. ఈ రోజుల్లో చాలా మంది చదువులు చదువుతున్నా అందుకు తగ్గ




ఉద్యోగాలు సాధించలేకపోతున్నారు. అందుకోసం స్కిల్ యూనివర్శిటీ సీఎం ఆలోచనల నుంచి పుట్టింది. ఇదో మైల్ స్టోన్. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేటలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారు. వర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు 100 కోట్లు కేటాయించారు. అటు సర్కారీ బడుల్లో విద్యార్థులకు తొలి రోజే యూనిఫాం, పుస్తకాలు అందజేశారు. యూనిఫాంలు కుట్టే బాధ్యత స్వయం సహాయక సంఘాలకు అప్పగించారు.

19 నియోజకవర్గాల్లో స్కూల్ క్యాంపస్ లకు శంకుస్థాపన

రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కోచింగ్ లకు ఖర్చు లేకుండా ప్రభుత్వం ముందు చూపుతో ఈ కార్యక్రమాన్ని టేకప్ చేస్తోంది. అటు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు 100 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేయనుంది. ప్రతి నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో 100 కోట్లతో ఒక్కో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే 19 సెగ్మెంట్లలో ఈ స్కూల్ క్యాంపస్ లకు శంకుస్థాపన చేశారు. అధునాతన సాంకేతిక కేంద్రాలుగా ఐటీఐలను మార్చుతున్నారు. ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహిస్తున్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి టీచర్ ఉద్యోగాలిచ్చింది ప్రభుత్వం. విద్యా కమిషన్ ఏర్పాటు చేశారు. హాస్టల్స్ విద్యార్థులకు డైట్,కాస్మోటిక్ ఛార్జీలను పెంచారు. ప్రభుత్వ స్కూల్ పిల్లల కోసం తెలంగాణ దర్శిని తీసుకొచ్చారు.

మహిళా శక్తి కింద రూ.20 వేల కోట్ల రుణాల లక్ష్యం

సింగరేణిలో కారుణ్య నియామకాలు చేపట్టడం, కాంట్రాక్టు కార్మికులకు కూడా తొలిసారిగా బోనస్ ప్రకటించడం ఈ ప్రభుత్వంలో తీసుకున్న కీలక నిర్ణయాలు. గల్ఫ్ కార్మికుల కోసం 5 లక్షల ఆర్థిక సాయం, గిగ్ వర్కర్స్ కోసం 5 లక్షల ప్రమాద బీమా, సెర్ప్ కింద మహిళా శక్తి కార్యక్రమం, బ్యాంకు లింకేజీ ద్వారా 20 వేల కోట్ల రుణాలు ఇప్పించే లక్ష్యం పెట్టుకుంది. ఇందిరా మహిళాశక్తి పాలసీ తీసుకొచ్చింది. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా జీవిత బీమా పథ, ఇందిరా రుణ బీమా పథకం ఇవన్నీ మహిళల కోసం తొలి ఏడాదిలో తీసుకున్న నిర్ణయాలు.

114 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనపరుచుకున్న హైడ్రా

మౌలిక వసతుల కల్పనలో హైదరాబాద్ కు తొలి ఏడాదిలోనే పెద్ద పీట వేశారు. హైడ్రా తీసుకురావడం, మురుగునీరు, వరదనీటి పారుదల కోసం చర్యలు చేపట్టడం, ట్రాఫిక్ కష్టాల నుంచి గట్టెక్కించేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నారు. అటు మెట్రో దశ కోసం 76 కిలోమీటర్ల ట్రాక్ వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. అటు హైదరాబాద్ అభివృద్ధిలో మూసీ పునరుజ్జీవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. కొత్త హైకోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం, సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఇవన్నీ కీలకంగా మారాయి. 30 ప్రాంతాల్లో హైడ్రా 114 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనంచేసుకుంది. 310 అక్రమ నిర్మాణాలను కూల్చి వేశారు.


స్పీడ్ పాలసీ కింద 19 అభివృద్ధి ప్రాజెక్టులపై ఫోకస్

అసలు సిసలైన అభివృద్ధి అంటే ఏంటో తొలి ఏడాదిలోనే తీసుకున్న నిర్ణయాలతో అందరికీ తెలిసి వచ్చింది. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు ధీటుగా ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి పునాది వేశారు సీఎం. ముచ్చర్ల ప్రాంతంలో హెల్త్ హబ్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ హబ్ అభివృద్ధి చేయనున్నారు. ఆగస్ట్ 2న జాబ్ క్యాలెండర్‌ను రిలీజ్ చేశారు. వచ్చే ఏడాది నోటిఫికేషన్ షెడ్యూల్స్ కూడా ఇచ్చేశారు. ఇలా జాబ్ క్యాలెండర్ ఇచ్చిన తొలి ప్రభుత్వం కూడా ఇదే. నిరుద్యోగుల గరిష్ఠ వయోపరిమితి 46 సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్ధారించింది. ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులు కూడా పూర్తి చేసింది ఈ తొలి ఏడాదిలోనే. ఇక స్పీడ్ అంటే స్మార్ట్, ప్రోయాక్టివ్, ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ స్కీం కింద 19 అభివృద్ధి ప్రాజెక్టులపై సర్కారు ప్రత్యేకంగా దృష్టి సారించింది. నిర్ణీత వ్యవధిలో ప్రాజెక్టుల పూర్తికి.. స్పీడ్ పేరుతో సరికొత్త కార్యక్రమానికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా కొడంగల్ ను తీర్చి దిద్దుతున్నారు.

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో నాలుగో స్థానంలో తెలంగాణ

ఆర్థిక వృద్ధిలో తెలంగాణ జీడీపీ 9.2% గా నమోదైంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల సాధనలో తెలంగాణ దేశంలో నాలుగో స్థానంలో నిలిచింది. గతంలో 9వ స్థానం ఉంటే ఏడాదిలోనే సీన్ మొత్తం మార్చేశారు. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి రికార్డ్ సాధిస్తే, విద్యుత్ ఉత్పత్తిలో కేటీపీఎస్ రికార్డు సృష్టించింది. విద్యుత్ వినియోగంలో రికార్డు, ధాన్యం కొనుగోళ్లలో 10 వేల కోట్ల రూపాయల చెల్లింపులతో రికార్డు ఇలాంటివెన్నో ఈ ఏడాది కాలంలోనే జరిగాయి. సో రాష్ట్ర ఉజ్వల భవిష్యత్ దిశగా రెండో ఏడాదికి స్వాగతం పలుకుతోంది ప్రజా ప్రభుత్వం.

# తెలంగాణ పల్లెల్లో ఇంటర్నెట్ విప్లవం..



పల్లెలే దేశాభివృద్ధి సూచికలు. ఒక దేశం పురోగతిని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన పరిస్థితులు నిర్వచిస్తాయి. తెలంగాణ ఏర్పాటు తరువాత రాష్ట్రం రాష్ట్రం అనేక రకాలుగా ప్రగతి సాధించింది అనేది నిజం. రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన రంగాలలో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. రేవంత్ రెడ్డి సర్కార్ దీనిని ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ విప్లవాన్ని తీసుకురాబోతోంది. ప్రతి ఇల్లు ఇక ఇంటర్నెట్ సౌకర్యాన్ని పొందనుంది. రూ. 300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి. రాష్ట్రంలోని లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించనుంది. ఇది వై÷ కనెక్షన్ లాంటిది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు టెలిఫోన్, పలు తెలుగు ఓటీటీలను గ్రామీణ ప్రజలు చూడటానికి వీలుపడుతుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం దీనిని ప్రారంభిస్తారు. తరువాత మిగిలిన గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తిచేయనున్నారు. దేశంలోని అన్ని గ్రామాలకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించే లక్ష్యంతో భారత్ నెట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి రూ.2,500 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద గ్రామాల్లో ప్రతి ఇంటికి అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించేందుకు ఫైబర్ నెట్ కనెక్షన్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వ్యవస్థ ఏర్పాటు బాధ్యతను టీ ఫైబర్ సంస్థ తీసుకుంది. ప్రతి ఇంటికి రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. దీన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చు. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది. ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచి సీఎం నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు.

# తామూ కోరుకుంటున్నది అదే

న్యూఢిల్లీ,అవకాశం ఇస్తే ఇండియా కూటమి సారథ్య బాధ్యతలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించిన విషయం తెలిసిందే. దీదీ ప్రకటనపై శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ తాజాగా స్పందించారు. తాము కోరుకుంటున్నది కూడా అదే అని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై మాట్లాడేందుకు త్వరలో కోల్‌కతా వెళ్లనున్నట్లు చెప్పారు. 'మమతా జీ అభిప్రాయం మాకు తెలుసు. ఆమె భారత కూటమిలో ప్రధాన భాగస్వామి కావాలనే మేమూ కోరుకుంటున్నాం. దీదీ అయినా, అరవింద్ కేజ్రీవాల్ అయినా, శివసేన అయినా.. మేమంతా కలిసే ఉన్నాం. ఈ విషయంపై మమతా బెనర్జీతో మాట్లాడేందుకు మేము త్వరలో కోల్‌కతా వెళ్తాం' అని సంజయ్ రౌత్ విలేకరుల సమావేశంలో అన్నారు. కాగా, ప్రతిపక్ష ఇండియా కూటమి పనితీరు పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బెంగాల్ వార్తా చానెల్ న్యూస్ 18 బంగ్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా తన పాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్ష కూటమికి సారథిగా వ్యవహరిస్తూ రెండు బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలనని చెప్పారు. ఇండియా కూటమిని తాను ఏర్పాటు చేశానని, అవకాశం ఇస్తే కూటమి సజావుగా నడిచేలా చూసుకుంటానని మమత చెప్పారు. బెంగాల్ నుంచే కూటమిని నడిపించగలనని పేర్కొన్నారు.

# కేరళ నర్సులపై భారీ కేసులు నమోదు

కొచ్చి, కేరళ నర్సులపై భారీ కేసులు నమోదు అయ్యాయి. కువైట్‌కు చెందిన గల్ఫ్ బ్యాంక్ నుంచి కోట్ల రుణం తీసుకుని ఉడాయించారు. సుమారు 1400 మంది మలయాళీలు.. దాదాపు 700 కోట్ల రుణం తీసుకుని ఎగ్గొట్టినట్లు తెలుస్తోంది. సాలరీ సర్టిఫికేట్లను గ్యారెంటీగా పెట్టి .. గల్ఫ్ బ్యాంక్ నుంచి రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై కేరళలో దర్యాప్తు మొదలైంది. ఈ నేపథ్యంలో గల్ఫ్ బ్యాంక్‌కు చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ కేరళను విజిట్ చేశారు. లా అండ్ ఆర్డర్ ఏడీజీపీకి ఆయన ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ఆధారంగా ఇప్పటికే 10 కేసులు నమోదు చేశారు. ఎర్నాకుళం, కొట్టాయం జిల్లాల్లో ఆ కేసులు నమోదు అయ్యాయి. ఒక్కొక్క నర్సు సుమారు 50 లక్షల నుంచి 2 కోట్ల వరకు రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ బ్యాంక్ కువైట్ షేర్‌హోల్డింగ్ కంపెనీ లో మోసం జరిగినట్లు గుర్తించారు. నిందితుల్లో ఎక్కువ శాతం మంది నర్సులే ఉన్నట్లు తేలింది. డిఫాల్టర్ల వివరాలను పోలీసులకు బ్యాంకు వెల్లడించింది. ఆ వివరాల ఆధారంగా కేసులను రిజిస్టర్ చేస్తున్నారు. మూడు నెలల క్రితం బ్యాంకులో ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించారు. తొలుత చిన్న రుణాలను తీసుకుని.. వాటిని సకాలంలో చెల్లించేవారు. దీంతో బ్యాంకు నమ్మకాన్ని గెలుచుకునేవారు. 2020 నుంచి 2022 మధ్య కాలంలో ఈ ఫ్రాడ్ జరిగింది. ఆ తర్వాత భారీ మొత్తంలో లోన్ తీసుకుని .. విదేశాలకు లేదా స్వంత దేశాలకు వెళ్లిపోతున్నట్లు బ్యాంక్ ఆరోపించింది. రుణం తీసుకున్న వారి లోకల్ అడ్రెస్సులు బ్యాంక్ వద్ద ఉన్నాయి. ఆ వివరాలను పోలీసులకు అందజేశారు. చాలా ప్లాన్ ప్రకారం ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించిన బ్యాంకు అధికారులు.. ఈ కేసులో దర్యాప్తు కోసం కేరళ పోలీసుల్ని ఆశ్రయించారు.

# బియ్యంచిచ్చు!

అమరావతి, ఏపీ రాజకీయాలు కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం చుట్టే సాగుతున్నాయి. అంతేకాదు ఈ వ్యవహారం జనసేనలో చిచ్చు పెట్టినట్టు కనిపిస్తోంది. ఇద్దరు ముఖ్య నేతల మధ్య కోల్డ్‌వార్ నడుస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిని టిడిపి నేతలు తమకనుకూలంగా మార్చుకుంటున్నట్లు ఇరుపార్టీల్లో జోరుగా చర్చ సాగుతోంది. కాగా కూటమిలోని రెండు పార్టీల మధ్య నెలకొన్న విభేదాలను కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును తన స్వంత అడ్డాగా మార్చుకొని లక్షల టన్నుల ప్రజా పంపిణీ వ్యవస్థ –పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా విదేశాలకు రవాణా చేసిన వైసిపి నేత తాను కేసుల నుంచి బయట పడేందుకు చక్రం తిప్పుతు న్నట్లు సమాచారం. ఆ మూడు పార్టీలకు చెందిన కొందరి స్వార్థ, రాజకీయ ప్రయోజనాల మూలంగానే బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర దర్యాప్తు, బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక సీజ్, కేసుల నమోదు, బాధ్యులపై చర్యలు చేపట్టట్లేదని ఆరోపణలొస్తున్నాయి. బియ్యం అక్రమ రవాణాను రాజకీయ విమర్శలకు ఉపయోగించడానికి, వీలైన మేరకు కేసులను తాత్సారం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూన్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతోందంటూ సమీక్ష చేసి, కొద్ది మొత్తంలో బియ్యాన్ని పట్టుకొని, ఈ వ్యవహారంలో ఆలిండియా సర్వీస్ అధికారుల పాత్ర ఉందని ప్రకటిం చారు. అనంతరం కొన్ని మాసాల వరకు ఎలాంటి దర్యాప్తు లేదు. ఇటీవల నెల్లూరు పర్యటనలో ఉన్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులు స్టెల్లా నౌక గురించి ఉప్పందించారు. ఆ నౌకను దాటించేస్తారన్న ఆలోచనతో హుటాహుటిన పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టుకు చేరుకొని నౌకలో అక్రమంగా తరలుతున్న బియ్యాన్ని సీజ్ చేయించేందుకు ప్రయత్నించారు. మామూలుగా అయితే తమ పార్టీకి చెందిన నాదెండ్ల మనోహర్ సివిల్ సప్లయిస్ శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన్ని అప్రమత్తం చేయకుండా పవన్ కళ్యాణెళి నేరుగా కాకినాడకు వెళ్లడంతో చర్చ మొదలైంది. నాదెండ్లపైనా, సివిల్ సప్లయిస్ అధికారులపై నమ్మకం లేకనే పవన్ నేరుగా రంగంలోకి దిగారనీ చెబుతున్నారు. నాదెండ్ల కావాలనే బియ్యం అక్రమ రవాణాపై సాచివేతగా ఉన్నారని అనుమానించడం వల్లనే పవన్ నేరుగా కార్యరంగంలోకి దిగారని సమాచారం. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో కొందరు టిడిపి నేతల ప్రమేయం కూడా ఉందని, వారికి నాదెండ్ల పరోక్షంగా సహకరిస్తున్నారన్న అనుమానం పవన్‌లో ఉందని జనసేన పార్టీలో చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా, వాటాలు కుదరకనే పవన్ కాకినాడకు వెళ్లారన్న ఆరోపణలు ఇటు జనసేనలో ఒక గ్రూపు నుంచి అటు టిడిపి నుంచి వస్తున్నాయి. మొత్తానికి బియ్యం అక్రమ రవాణా జనసేన ముఖ్య నేతల్లో తీవ్ర విభేదాలకు కారణమైందన్న వాదనలు బయలుదేరాయి. ఃుడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు కొందరు టిడిపి మంత్రుల అండదండలున్నాయని సమాచారం. తమ వారిని రక్షించుకునేందుకు జనసేన మంత్రుల మధ్య నెలకొన్న విభేదాలను వ్యూహాత్మకంగా ఉపయోగ పెట్టుకుంటున్నట్లు టిడిపి, జనసేన పార్టీల్లో చర్చించుకుంటున్నారు. అందుకే కేబినెట్ సబ్ కమిటీ సమీక్షలకే పరిమితమవుతోందని, ఇప్పటి వరకు ఎలాంటి నిర్దిష్ట చర్యలకు, దర్యాప్తునకు నిర్ణయాలు జరగలేదని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును నడిపిస్తున్న ఓ వైసిపి కీలక నేత, ఆయన కుటుంబం జనసేన, టిడిపి ఎత్తులను తమకనుకూలంగా మార్చుకుంటున్నారని సమాచారం. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే రైస్ మిల్లర్ల, మాఫియా నెట్ వర్క్ చాలా మట్టుకు కూటమి కనుసన్నల్లోనే ఉందని, వాళ్లని వాళ్లు రక్షించుకునేందుకు ప్రయత్నిస్తారు కాబట్టి మధ్యలో తనకేం కాదని, తాను సులభంగా కేసుల నుంచి బయట పడవచ్చన్న ఆలోచనతో అందుకనుగుణంగా చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది.

# ఏపీలో కూటమి వచ్చాక విద్యారంగం నిర్వీర్యం

అమరావతి, ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమయ్యిందని మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు మేరుగ నాగార్జున ఆరోపించారు. శనివారం తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యామీట్లను దగా మీట్లుగా అభివర్ణించారు. వైసీపీ హయాంలో విద్యా క్యాలెండర్ ప్రకారం ఫీజులు అందేవని పేర్కొన్నారు. రూ. 72వేల కోట్లు కేటాయించి విద్యారంగంలో సంస్కరణలు తీసుకువచ్చామని, విద్యాదీవెన, వసతి దీవెన లాంటి పథకాలు విద్యారంగ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడ్డాయని వెల్లడించారు. ప్రభుత్వం రూ. 3,900 కోట్ల బకాయిలను విడుదల చేయడం లేదని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం పెడితే చంద్రబాబు కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని , ప్రభుత్వ కుట్రలకు విద్యారంగం పూర్తిగా నాశనమైందని విమర్శించారు. ఉన్నత విద్యామండలిలలో ఇరవై మంది వైస్ ఛాన్సలర్లను బెదిరించి రాజీనామాలు చేయించి ఇప్పటి వరకు ఎవరినీ కూడా భర్తీ చేయలేదని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను కాకుండా ప్రైవేట్ పాఠశాలు అభివృద్ధి చెందాలనే కుట్రతో ప్రభుత్వం అడుగులు వేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులున్నాయని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా రాష్ట్రంలోని వర్సిటీలకు వైస్ ఛాన్సలర్‌ను ఎందుకు నియమించడం లేదని దుయ్యబట్టారు.

# కుప్పంలో రెండు థియేటర్లు సీజ్

చిత్తూరు,చిత్తూరు జిల్లా కుప్పంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్‌కు షాక్ తగిలింది. పుష్ప 2 చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లను అధికారులు సీజ్ చేశారు. దీనిపై అల్లు అర్జున్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుప్పంలో ఓ స్థానిక నేతకు చెందిన లక్ష్మీ, మహాలక్ష్మీ థియేటర్లలో పుష్ప 2 చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు. అయితే తాజాగా ఈ రెండు థియేటర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. థియేటర్ల లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా, ఎన్‌వోసీ సర్టిఫికెట్ లేకుండానే సినిమాను ప్రదర్శిస్తున్నారంటూ నోటీసులు ఇచ్చారు. అర్థాంతరంగా సినిమాను నిలిపివేసి మరీ థియేటర్‌కు తాళాలు వేశారు. దీంతో వీకెండ్‌లో సినిమా చూడాలని ఎంతో ఆశగా వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా థియేటర్‌లో సినిమాలు ప్రదర్శిస్తున్నారని అధికారులు చెబుతున్నప్పటికీ.. దీనివెనుక కక్ష సాధింపు ఉన్నట్లుగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో నంద్యాలకు వెళ్లిన అల్లు అర్జున్ వైసీపీ నేత శిల్పా రవికి మద్దతు పలకడం పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలకు ఆగ్రహం తెప్పించింది. సొంత ఫ్యామిలీకి చెందిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీకి కాకుండా ప్రత్యర్థులకు ప్రచారం చేయడమేంటని అల్లు అర్జున్‌పై పలువురు కక్ష కట్టారు. ఈ క్రమంలోనే పుష్ప 2 సినిమాపై కావాల్సినంత నెగిటివ్ ప్రచారం చేయాలని చూశారు. కానీ డిసెంబర్ 5వ తేదీన విడుదలైన పుష్ప 2 చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకెళ్తోంది. తొలిరోజే అత్యధిక గ్రాస్ వసూలు చేసిన సినిమాగా కూడా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే బన్నీకి వస్తున్న క్రేజ్ చూసి ఓర్వలేకనే ఇలా టీడీపీ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అభిమానులు భావిస్తున్నారు.

# కంటెంట్ కోసమేనా?

హైదరాబాద్,దమ్ముంటే అరెస్ట్ చేయండి.. మేము రెడీ. మమ్మల్ని అరెస్ట్ చేసే సత్తా మీకు ఉందా.. ఉంటే పోలీసులను పంపండి అంటూ సవాల్ విసురుతున్నారు ఆ పార్టీ నేతలు. ఏదీ లేకపోతే గోదారే దిక్కన్నట్లు.. ఆ పార్టీకి ఇప్పుడు అరెస్ట్ ల అవసరం ఎంతైనా ఉంది. దానికి కారణం కంటెంట్ కోసమేనట. కటకటాల పాలైతే చాలు.. తమ పార్టీకి ఫుల్ కంటెంట్ దొరుకుతుందని వారి అభిప్రాయమో ఏమో కానీ, పోలీసులను చూస్తే చాలు 'సై నా రాజా సై సై' అనేస్తున్నారు. ఇక మీడియా కెమెరాలు ఆ టైమ్ లో కనిపించాయా మరీ రెచ్చిపోతున్నారట. ఇలా అరెస్ట్ కోసం పాకులాడుతున్న తీరు బీఆర్ఎస్ లో ఉందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఇంతకు ఆ అభిప్రాయానికి తావిచ్చిన ఘటనలు ఏవో, ఎందుకిలా తెలుసుకుందాం. తెలంగాణలో పదేళ్ల పరిపాలన సాగించిన పార్టీ బీఆర్ఎస్. ఆ పార్టీని బీట్ చేసి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్. సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉండి, పాదయాత్ర చేసి పార్టీని బలోపేతం చేసుకున్నారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కడితే సోనియా, రాహుల్ గాంధీలు రేవంత్ రెడ్డిని సీఎం పీఠంపై కూర్చోబెట్టారు. గత బీఆర్ఎస్ చేయలేని అభివృద్ధిని అనతికాలంలోనే సీఎం రేవంత్ సర్కార్ ప్రజలకు రుచి చూపింది. అంతేకాదు ఓ వైపు ఆరు గ్యారంటీలు, మరో వైపు జాబ్ నోటిఫికేషన్స్ విడుదల చేస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి తన మార్క్ పాలన కొనసాగిస్తున్నారు. అలాగే గత ప్రభుత్వం రుణమాఫీని అదిగో ఇదిగో.. అంటూ తాత్సారం చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు మాఫీ చేయడం విశేషం. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఫ్రీ బస్సు, గృహ జ్యోతి, రూ. 500 కే సిలిండర్, 54 వేలకు పైగా ఉద్యోగాలు, సన్న బియ్యంకు రూ. 500 బోనస్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు ఉన్నాయి. ఇక్కడే బీఆర్ఎస్ కు దిమ్మతిరిగిందని చెప్పవచ్చు. తాము పదేళ్లు పరిపాలన చేసిన కాలంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు అష్టకష్టాలు పడితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో పథకాలు అమలు చేసి ప్రజాదరణ పొందడంతో బీఆర్ఎస్ తలలు పట్టుకుంది. ప్రతిపక్ష హోదాలో ఉన్న తాము ఉనికి కాపాడుకోకపోతే, ఇక అంతే సంగతులన్న అభిప్రాయం బీఆర్ఎస్ అధినాయకత్వం వద్ద చర్చ సాగిందట. ఏది ఏమైనా ప్లాన్ %-% ఏగా సోషల్ మీడియాను పావుగా వాడుకొని కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డిలపై బురదజల్లే యత్నానికి శ్రీకారం చుట్టింది. ఈ మాటలకు ఆధారం స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు ఈ విషయంపై కామెంట్స్ చేయడమే. ఆ ప్రభావం కూడా ప్రజలపై చూపకపోవడంతో, ప్లాన్ బీ అమలుకు బీఆర్ఎస్ తెగ ప్రయత్నాలు చేస్తోందట. ప్లాన్ బీ ఏమిటో తెలుసా కటకటాలకు వెళ్లడమే. రోజురోజుకు ఉనికిని కోల్పోతున్న క్రమంలో ఆత్మవిమర్శలో పడ్డ బీఆర్ఎస్ ప్లాన్ బీని మాత్రం అమలు చేయడంలో కాస్త సక్సెస్ అయిందనే చెప్పవచ్చు. ఇప్పటికే బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై అవినీతి ఆరోపణలు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, ఫార్ములా ఏ1 కార్ రేసింగ్ లో అవినీతి, భూముల ఆక్రమణ ఇలా ఎన్నో కీలక అంశాలపై బీఆర్ఎస్ పార్టీ విమర్శలను, విచారణలను ఎదుర్కొంటోంది. ఈ తరుణంలో ఫార్ములా కార్ రేసింగ్ కి సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ పేరు తెరమీదికి రావడంతోనే.. నేను రెడీ, జైలుకు వెళ్తా, పుస్తకాలు చదువుకుంటా, జిమ్ ప్రాక్టీస్ చేస్తా అరెస్ట్ చేస్తే చేసుకోండి అంటూ కేటీఆర్ ప్రకటన ఇచ్చేశారు. అలాగే అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కూడా నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి చిందులు వేశారు. అలా చిందులు వేస్తే పోలీసులు అరెస్ట్ చేస్తారన్న విషయం కూడా తెలిసీ ఎమ్మెల్యే అలా ఎందుకు చేశారన్నది సమాధానం లేని ప్రశ్న. చివరకు పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక్క అరెస్ట్ తో బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లేందుకు కావాల్సినంత కంటెంట్ ఇచ్చారు కౌశిక్ రెడ్డి. కౌశిక్ అరెస్ట్ సమయంలో అయితే హరీష్ రావు రూటే సపరేట్. ఆందోళన అన్నారు.. నిరసన అన్నారు..

# బీజేపీ సరికొత్త ఆరోపణాస్త్రం...

న్యూఢిల్లీ,పార్లమెంట్ సమావేశాలు వచ్చాయంటే విపక్షాలు వివిధ ప్రజా సమస్యలను ఆయుధాలుగా మలచుకుని అధికారపక్షంపై విరుచుకుపడుతుంటాయి. నిర్మాణాత్మక విమర్శలతో ప్రతిపక్షాలు తమవంతు బాధ్యతను నిర్వర్తిస్తూ ఉంటాయి. కానీ ఇది గతం. ఇప్పుడంతా రాజకీయమే. ఒకరిపై ఒకరు తీవ్రమైన ఆరోపణలు, విమర్శలు, అర్ధసత్యాలు, అసత్యాలతో విరుచుకుపడడమే నిత్యకృత్యంగా మారిపోయింది. మరింత దిగజారి కించపరిచే వ్యాఖ్యలతో వ్యక్తిత్వ హననాలకు సైతం తెగబడుతున్నారు. ఆ పార్టీ, ఈ పార్టీ అని తేడా ఏమీ లేదు.. దాదాపు అన్ని పార్టీలదీ ఇదే పరిస్థితి అన్నట్టుగా తయారయ్యాయి నేటి రాజకీయాలు. వీటికి భిన్నంగా ఆశించడమే మూర?త్వం అనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇంత దిగజారినా సరే.. పార్లమెంట్ సమావేశాల వేళ ప్రజలు రోజూ ఎదుర్కొంటున్న సమస్యల ప్రస్తావన వస్తుందేమో, వాటికి ప్రభుత్వం పరిష్కారం వెతికే ప్రయత్నం చేస్తుందేమోనన్న ఆశ సామాన్యుల్లో ఉంటుంది. కానీ అందుకు పూర్తి భిన్నంగా భారతదేశ ఎదుగుదలను ఓర్వలేని విదేశీ దుష్టశక్తులు తలపెట్టిన కుట్రల్లో భారత ప్రతిపక్షాలు భాగమవుతున్నాయి. "దేశం ఏమైపోతే మాకేంటి.. ప్రజాసమస్యలతో మాకు పనేంటి.. మాకు రాజకీయాలే ముఖ్యం" అన్నట్టుగా వ్యవహరిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలను గమనిస్తే.. సరిగ్గా సమావేశాలకు కొద్ది రోజుల ముందు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశంలోని కొన్ని కార్పొరేట్ శక్తులను లక్ష్యంగా చేసుకుని కథనాలు విడుదలవుతున్నాయి. వాటినే అస్త్రాలుగా మలచుకుంటూ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రతిరోజూ ఆందోళన చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుపడుతున్నాయి. ఫలితంగా ఎలాంటి చర్చలు లేకుండానే శీతాకాల సమావేశాల్లో తొలి వారం రోజులు వృధా అయ్యాయి. రెండో వారం పరిస్థితి కాస్త మెరుగుపడినప్పటికీ.. ప్రధాన ప్రతిపక్షం ఎత్తుకున్న అంశాన్ని మాత్రం విడిచిపెట్టలేదు. దీంతో అధికారపక్షం అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ఓ సంస్థతో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సంబంధం ఉందంటూ ఆరోపణలు మొదలుపెట్టింది. "ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (%రాజజ్రా%)"తో రాహుల్ గాంధీ కలిసి పనిచేస్తున్నారని భారతీయ జనతా పార్టీ (%దీజూ%) నేతలు సంబిత్ పాత్ర, డా. కే. లక్ష్మణ్ విమర్శించారు.

ఇంతకీ OCCRP అంటే ఏంటి?

"ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ ' ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టులతో ఏర్పాటైన నెట్‌వర్క్. ఇద్దరు సీనియర్ పాత్రికేయులు డ్రూ సులివాన్, పాల్ రాడు ఈ సంస్థను ఏర్పాటు చేయగా, అమెరికా ప్రభుత్వంతో పాటు వివిధ అంతర్జాతీయ ఎన్జీవోలు నిధులు సమకూర్చుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వ్యవస్థీకృత నేరాలను వెలికితీయడమే లక్ష్యంగా ఈ సంస్థ ఏర్పాటైంది. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంలో ఉన్న 50కి పైగా స్వతంత్ర సంస్థలు, ఎన్జీవోలతో కలిసి పనిచేస్తోంది. స్వీడిష్ టెలికాం బ్రైబరీ, పనామా పేపర్స్ వంటి ఆర్థిక నేరాలు, వివిధ దేశాధ్యక్షుల వ్యవస్థీకృత నేర సామ్రాజ్యాలపై అనేక రిపోర్టులను విడుదల చేసింది. 2006లో ఏర్పాటైన ఈ సంస్థ ఇప్పటి వరకు అగ్రరాజ్యం అమెరికా గురించి ఒక్క నివేదిక కూడా విడుదల చేయలేదు. ఎందుకంటే అమెరికా ప్రభుత్వంతో పాటు, అమెరికన్ బిలియనీర్ జార్జ్ సోరోస్ అందించే నిధులతో నడుస్తున్న సంస్థ చీకటి ఎజెండా గురించి ఫ్రెంచ్ పత్రిక మీడియాపార్ట్ ఓ కథనం ప్రచురించింది. ఇందులో అమెరికా ప్రభుత్వంతో ఉన్న సంబంధాలతో పాటు వారి ఎజెండా ప్రకారం %రాజజ్రా% నడుచుకుంటోందని పేర్కొంది. అదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రపంచ రాజకీయాల్లో అమెరికా పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వివిధ దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం సహా అనేక రకాల కుట్రలకు పాల్పడుతూ ఉంటుంది. ఇంకా చెప్పాలంటే శరవేగంగా వృద్ధి సాధించే దేశాలంటే ఆ దేశానికి ఏమాత్రం గిట్టదు. వాటిని దెబ్బతీసేందుకు అనేక రకాల కుట్రలకు, పన్నాగాలకు తెగబడుతుంది. ఈ క్రమంలో ఆ దేశంలోని రాజకీయ పార్టీలను కూడా పావులుగా మార్చుకుంటుంది. వారికి అన్ని రకాల వనరులు సమకూర్చి ఆ పార్టీలను అధికారంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తూ ఉంటుంది. తద్వారా తమ చెప్పుచేతల్లో ఉండే దేశాధినేతలను తయారు చేసుకోవాలని చూస్తుంది.

బీజేపీ ఆరోపణలేంటి?



కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై భారతీయ జనతా పార్టీ తీవ్రమైన ఆరోపణలు చేసింది. భారతదేశాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర చేస్తున్న పరిశోధనాత్మక మీడియా సంస్థలతో రాహుల్ గాంధీ జతకట్టారని విమర్శించింది. వేగంగా వృద్ధి చెందుతున్న భారతదేశాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగా పనిగట్టుకుని వ్యతిరేక కథనాలను వండివార్చుతున్న %రాజజ్రా% వంటి సంస్థలు, అమెరికన్ ఏజెన్సీలతో రాహుల్ గాంధీ ప్రమాదకర బంధాన్ని కలిగి ఉన్నారని బీజేపీ ఎంపీలు సంబిత్ పాత్ర, డా. కే. లక్ష్మణ్ పార్లమెంటులో ఆరోపించారు. అనంతరం సంబిత్ పాత్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "రాహుల్ గాంధీ అత్యున్నతస్థాయి ద్రోహి అని చెప్పేందుకు నేను ఏమాత్రం వెనుకాడను" అంటూ తీవ్రంగా స్పందించారు. అమెరికన్ ఏజెన్సీలు, OCCRP వంటి సంస్థలు భారతదేశ ప్రతిష్టకు భంగం కలిగించేలా, దేశ వృద్ధికి విఘాతం కలిగించేలా కథనాలు రూపొందిస్తాయని, వాటిని తన దుష్ప్రచారానికి రాహుల్ గాంధీ అస్త్రంగా మలచుకుంటారని సంబిత్ పాత్రా సూత్రీకరించారు.

కోవాక్సిన్ వివాదం:

బ్రెజిల్ గురించి OCCRP ఇచ్చిన ఓ నివేదికను ఆధారంగా చేసుకుని తప్పుడు సమాచారంతో రాహుల్ గాంధీ చేసిన విమర్శల కారణంగా 324 మిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్ రద్దయిందని సంబిత్ పాత్రా ఆరోపించారు.

పెగాసస్ ఆరోపణలు:

పెగాసస్ విషయంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు సైతం OCCRP నివేదికను ఆధారంగా చేసుకుని చేసినవేనని సంబిత్ పాత్రా అన్నారు. ఇదంతా భారతదేశానికి వ్యతిరేకంగా సమన్వయంతో జరిగిన కుట్రగా ఆయన అభివర్ణించారు.

నేషనల్ హెరాల్డ్ కేసు:

నేషనల్ హెరాల్డ్ అవకతవకలపై జరిగిన దర్యాప్తులో రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు వ్యతిరేకంగా జరిగిన విచారణను %రాజజ్రా% 'రాజకీయ ప్రేరేపిత' చర్యగా పేర్కొంది. ఇది కూడా దేశ వ్యతిరేక ఎజెండాలో భాగంగానే జరిగిందని పాత్రా తెలిపారు. ఇలాంటి ఉదాహరణలను ప్రస్తావించడంతో పాటు "రాహుల్ గాంధీకి దేశం ముందుకెళ్లడం ఏమాత్రం ఇష్టం లేదు. అలాగే పార్లమెంట్ సమావేశాలు సజావుగా జరగడం కూడా ఆయనకు నచ్చదు" అని పాత్రా ఆరోపించారు. అందుకే సరిగ్గా పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందే ఇలాంటి కుట్ర కథనాలు వెలువడుతున్నాయని అన్నారు. డా. కే. లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ సహా దేశంలోని మరికొన్ని ప్రతిపక్ష పార్టీలు దేశ వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడు చేసిన కొన్ని వ్యాఖ్యలు సైతం దేశ ప్రతిష్టకు మరింత భంగం కలిగించేలా ఉన్నాయి.

విపక్షంలోనూ భిన్నస్వరాలు

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి అదానీ గ్రూప్ అమెరికా ముడుపుల కేసును మాత్రమే పట్టుకుని ప్రజాసమస్యలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ గాలికొదిలేస్తోందని తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ వంటి మిత్రపక్షాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. దేశం ఓ వైపు అధిక ధరలు, నిరుద్యోగం సహా సంభాల్‌లో మతఘర్షణలు, మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలు, రైతుల ఆందోళన వంటి అనేక అంశాలపై చర్చించాల్సి ఉందని, కానీ కాంగ్రెస్ అదానీ అంశం తప్ప మరేదీ ప్రస్తావించడం లేదని ఆరోపిస్తున్నాయి.

# లాభాలు తీసుకుని.. నష్టాల నెపం వేస్తారా?



విశాఖ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నుంచి రూ.వేల కోట్లు డివిడెండ్లు తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు నష్టాల నెపం మోపుతున్నాయి. దీన్ని నిజమే అనుకునే వారూ లేకపోలేదు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంపై చేస్తోన్న కుట్రలు తెలియనవి కాదు. 'ఒక మంచి కుక్కపై పిచ్చి కుక్క అని ముద్రవేయడం, జనమంతా అది నిజమేనని అనుకునేలా చేయడం' ప్రస్తుత పాలకుల సిద్ధాంతంగా ఉంది. వైజాగ్ స్టీల్ విషయంలోనూ 1,395 రోజుల క్రితం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇదే పని చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తీవ్ర నష్టాలతో సంక్షోభంలోకి వెళ్లిపోయిందని, దీన్ని భరించలేమని పేర్కొంటూ ఓ రాయి విసిరారు. ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించారు. తమపై నష్టాల పేరిట వేసిన అపవాదును తొలగించుకునేందుకు, ప్లాంట్‌ను రక్షించుకునేందుకు నాటి నుంచీ ఉక్కు కార్మికులు అవిశ్రాంత పోరాటం చేస్తున్నారు. తొలి నుంచీ విశాఖ ఉక్కుపై మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం, ఆ పార్టీ పెద్దలు రోత పుట్టించే పాత వాదనలను ముందుకు తెస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రానికి చెందిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గతంలో మాట్లాడుతూ మిగతా సంస్థల కంటే ఇక్కడ అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉన్నారని, నష్టాలను భరించడం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాదని, సెయిల్‌లో విలీనానికి సాంకేతిక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఆయన వ్యాఖ్యలపై రాష్ట్రం, కేంద్రంలో అధికారంలో భాగస్వామ్య పక్షాలు టిడిపిగానీ, జనసేనగానీ నోరు విప్పలేదు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాంట్ పరిరక్షణకు తీసుకున్న చర్యలు శూన్యమేనని చెప్పాలి. పాలనా పగ్గాలు చేపట్టి ఆరు నెలలైనా 'ప్రైవేటీకరణ జరగదు' అనే మాటనే వల్లె వేస్తున్నారు తప్ప, కేంద్రం నుంచి ఆ మాటను చెప్పించడం లేదు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఎంపి శ్రీభరత్ కూడా ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేందుకు చేసిన ప్రయత్నాలేవీ లేవు.

నష్టాలు నిజమేనా?

విశాఖ ఉక్కుపై ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి ఎంత? ప్రభుత్వాలకు వివిధ రూపాల్లో ఎంత వెళ్లింది? పొందిన ఆదాయం ఎంత? లాభాలొచ్చినప్పుడు డివిడెండ్లు తీసుకుని, నష్టాలొచ్చినప్పుడు పెట్టుబడి ఎందుకు పెట్టడం లేదు? సహాయం ఎందుకు అందించడం లేదు? అన్న చర్చ కార్మికుల్లోనే కాదు సాధారణ ప్రజల్లోనూ జరుగుతోంది. ఉక్కు పరిశ్రమ ప్రారంభ సమయం 1980వ దశకంలో కేవలం రూ.4,890 కోట్లును మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిగా సమకూర్చింది. 2024 వరకూ కేంద్రానికి డివిడెండ్లు, పన్నుల రూపంలో వైజాగ్ ఉక్కు నుంచి రూ.40 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.12 వేల కోట్లు వెళ్లాయి. తాజాగా జీతాలకు రూ.100 కోట్లు, ప్లాంట్‌లో విద్యుత్ ఛార్జీల ఖర్చు కింద రూ.80 కోట్లను సైతం కేంద్రం ఇవ్వడం లేదు. లాభాలొచ్చినప్పుడు ఆదాయాన్ని ఆర్జించిన కేంద్ర ప్రభుత్వం నష్టాల ప్రచారంతో రూ.లక్షల కోట్ల విలువైన ఉక్కు పరిశ్రమను అదానీ, అంబానీ, మిట్టల్ లేదా టాటా ఇలా ఎవరికో కట్టబెట్టేయాలన్న ఆలోచనతో ఉంది. బిజెపి చేస్తున్న ఈ కుట్రలను కార్మికవర్గం ప్రతిఘటిస్తోంది.

అప్పు ఎంత ? ఆస్తులెలా ఉన్నాయి!

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రూ.20 వేల కోట్లు అప్పు పడిన మాట వాస్తవమే. ప్రారంభం నుంచి ఇప్పటివరకూ సొంత గనులను కేంద్రం ఇవ్వకపోవడంతో వేల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ గనుల సంస్థల వద్ద ముడిసరుకు కొనాల్సి వస్తోంది. గనులు కేటాయించి పూర్తి సామర్థ్యంతో ప్లాంట్‌ను నడిపితే అత్యంత సునాయాసంగా ఉత్పత్తి చేసి కార్మికులు ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తారు. 2015 నాటికి 120 శాతం రికార్డు ఉత్పత్తి సాధించి రూ.12,963 కోట్లు లాభాన్ని కార్మికులు తెచ్చి చూపించారు. లక్షల కోట్ల రూపాయలను దేశంలోని కార్పొరేట్లకు రుణ మాఫీ చేసిన మోడీ సర్కారు ప్రభుత్వ ఉక్కు పరిశ్రమకు రుణ మాఫీ చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైపెచ్చు రూ.4 లక్షల కోట్ల విలువైన విశాఖ ఉక్కును కేవలం రూ.30 వేల కోట్లకే కట్టబెట్టే కుట్రలకు పాల్పడడం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం తలపెట్టడమే.

## సిఎంను కలిసిన చక్రపాణి, దిల్ రాజు

హైదరాబాద్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీగా నియమితులైన ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా తనను విసిగా నియమించిన ందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సిఎం రేంవత్ కూడా చక్రపాణిని అభినందించారు. ఇకపోతే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి టీమ్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా

# డ్రగ్స్ వ్యతిరేక పోరాటం

బాపట్ల, డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పిల్లల చదువును తల్లిదండ్రులు పర్యవేక్షించాలి. వారు స్మార్ట్‌ఫోన్లకు బానిసలు కాకుండా చూసుకోవాలి. డ్రగ్స్ వ్యసనానికి విద్యార్థులు దూరంగా ఉండాలి. మానవ సంబంధాలను మాదక ద్రవ్యాలు నాశనం చేస్తాయి. రాష్ట్రంలో ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఈ రక్కసిని కర్కశంగా అణచివేస్తామన్నారు. ఈగల్ వ్యవస్థపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈగల్ వ్యవస్థను తీసుకువచ్చి గంజాయి వినియోగాన్ని పూర్తిగా నివారిస్తామని తెలిపారు. బాపట్ల మున్సిపల్ పాఠశాలలో శనివారం పేరెంట్స్-టీచర్స్ సమావేశం జరిగింది. బాపట్లలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో చంద్రబాబు, లోకేష్ మాట్లాడారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో చంద్రబాబు, లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఎలక్ట్రానిక్ డివైసెస్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చాలా మంది తయారయ్యారని వారి చర్యలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాయమాటలతో స్నేహం పేరుతో జీవితాలు నాశనం చేసే స్థాయికు వారు వచ్చారన్నారు. టెక్నాలజీతో మంచితో పాటు చెడు ఉంటుందని గుర్తుంచుకోవాలని అన్నారు. 24 గంటలపాటు ఫోన్ చూడటం వ్యసనం.. అదొక బలహీనత అని చెప్పారు. టీచర్లు, తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడి జీవితాలను పాడు చేసుకోవద్దని అన్నారు. ఒకసారి డ్రగ్స్ వ్యసనంలో పడితే తిరిగి మామూలు మనిషి కావడం కష్టమన్నారు. ఆ వ్యసనం సర్వనాశనం చేస్తుందని హెచ్చరించారు. గంజాయి కూరగాయల్లా ఇంటి దగ్గరే పండించే స్థాయికి వచ్చారని సీఎం చంద్రబాబు చెప్పారు. బాపట్ల సభలో చంద్రబాబు కొద్దిసేపు మౌనం పాటించారు. దీని వెనుక గొప్ప సంస్కారం ఉంది. బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరుగుతుంది. డ్రగ్స్ వద్దు బ్రో అంటూ విద్యార్థి ప్రసంగించాడు.. ఆ విద్యార్థితో సీఎం మాట్లాడటం ప్రారంభించారు. ఇంతలో మసీదులో నుంచి నమాజ్ ప్రారంభమైంది. వెంటనే సీఎం చంద్రబాబు మౌనం పాటించారు.. అందరూ నిశ్శబ్దంగా ఉండాలని సూచించారు. నమాజ్ ముగిసిన వెంటనే.. మళ్లీ సీఎం చంద్రబాబు ప్రసంగం ప్రారంభమైంది.

# పెద్ద ప్లాన్సే ఉన్నాయా..?

అమరావతి,తనపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేయడంపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. క్రిమినల్, లోఫర్, బ్రోకర్ అంటూ రెచ్చిపోయారు! సీఎం చంద్రబాబు, కేవీ రావు, నారా లోకేష్ లపై తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తే చంద్రబాబు జైలు పాలవ్వడం తథ్యం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అవును... ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు కాకినాడ పోర్టు వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. బియ్యం అక్రమ రవాణా, సీజ్ ది షిప్ దగ్గర మొదలైన వ్యవహారం ఇప్పుడు కాకినాడ పోర్టులో బెదిరించి షేర్లు తక్కువ రేటుకు రాయించుకున్నారంటూ సీఐడీకి ఫిర్యాదు చేసే వరకూ వెళ్లింది. ఇందులో భాగంగా... కాకినాడ పోర్టు యాజమాన్యాన్ని తమ బంధువులకు ఇప్పించుకునేందుకు విజయసాయిరెడ్డి తనను బెదిరించి షేర్లు తక్కువ రేట్లకు లాక్కున్నారంటూ మాజీ ఛైర్మన్ కేవీ రావు తాజాగా సీఐడీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సీఐడీ సాయిరెడ్డిపై లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసింది. దీనిపై సాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా అసలు ప్రభుత్వ రంగంలోని పోర్టు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ఎలా వెళ్లింది అంటూ.. పుట్టుపూర్వత్రాలు బయటకు తీసే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ రంగంలోని పోర్టును చంద్రబాబు ప్రైవేటు పరం చేశారని.. మలేషియా ప్రధాని మహాతిర్ మహమ్మద్ తనయుడు కొంటున్నారంటూ అప్పట్లో చంద్రబాబు చెప్పుకొచ్చారని అన్నారు. చివరికి ఆ ముసుగులో కేవీ రావుకు కాకినాడ పోర్టు కట్టబెట్టారన్నారు. కేవీ రావుని దొడ్డిదారిన సీఎండీ స్థానంలో కూర్చోబెట్టారని వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని చంద్రబాబు జేబు సంస్థ సీఐడీ ద్వారా కాకుండా సీబీఐ ద్వారా దర్యాప్తు జరపాలని సాయిరెడ్డి డిమాండ్ చేశారు. జగన్ పై కక్ష తీర్చుకోవాలనే ఇలాంటి అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే... స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసులో 58 రోజుల పాటు చంద్రబాబు జైల్లో ఉన్నారని.. ఆయన ఓ క్రిమినల్ అంటూ సాయిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నిజంగా అన్యాయం జరిగితే నాలుగున్నరేళ్లుగా కేవీ రావు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేవీ రావు అనే వ్యక్తి చంద్రబాబు చెంచా అని.. సింగపూర్ లో ఉండి ప్రపంచవ్యాప్తంగా బ్రోకర్ పనులు చేసే వ్యక్తి అని తీవ్ర విమర్శలు గుప్పించారు. మరో నాలుగున్నరేళ్లు చంద్రబాబు అధికారంల్మో ఉంటాడని..తాము మళ్లీ అధికారంలోకి వస్తే చంద్రబాబు జైలు పాలవ్వడం తథ్యమని సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకి పాలన చేతకాదని.. లోకేష్ కూడా అడ్మినిస్ట్రేటర్ కాదని.. పనికి రాని మంత్రి అని.. తండ్రీ కొడుకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. అసలు తనకు లుక్ ఔట్ నోటీసులు ఇవ్వాల్సిన అవసరం ఏమిటని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. వాస్తవానికి గత ఎన్నికల్లో వైసీపీ 11 స్థానాలకే పరిమితం అయ్యే స్థాయిలో ఓటమి పాలవ్వడానికి గల కారణాల్లో చంద్రబాబుని అరెస్ట్ చేయడం ఒకటనే చర్చ బలంగా జరిగిన సంగతి తెలిసిందే. ఆ వయసులో చంద్రబాబుని సెంట్రల్ జైలుకి పంపడం వైసీపీ సర్కార్ చేసుకున్న రాజకీయ ఆత్మహత్యా ప్రయత్నం అనే విశ్లేషణలూ తెరపైకి వచ్చాయి. అయితే... తాము మళ్లీ అధికారం లోకి వస్తే చంద్రబాబును అరెస్ట్ చేయడం కన్ ఫాం అంటూ సాయిరెడ్డి వ్యాఖ్యానిం చడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే... గత ఎన్నికల్లో 11 ఎందుకు వచ్చాయో సాయిరెడ్డికి క్లారిటీ లేదా? అనే ప్రశ్నలు దర్శనమిస్తున్నాయి!

# నా ల్యాప్‌టాప్, ఫోన్లు పదేపదే హ్యాక్ అవుతున్నాయ్ : పిట్రోడా

న్యూఢిల్లీ, గత కొన్ని వారాలుగా తన ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, సర్వర్‌లు పదేపదే హ్యాక్ అవుతున్నాయని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు శామ్ పిట్రోడా తెలిపారు. అంతటితో ఆగని హ్యాకర్లు తనపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు చెప్పారు. క్రిప్టోకరెన్సీ రూపంలో వేల డాలర్లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 'గత కొన్ని వారాలుగా నా ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, సర్వర్‌లు పదేపదే హ్యాక్ అవుతున్నాయి. హ్యాకర్లు క్రిప్టోకరెన్సీ రూపంలో పది వేల డాలర్లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. అడిగిన మొత్తం చెల్లించకపోతే నా ప్రతిష్ఠను దెబ్బతీస్తామని హెచ్చరించారు' అని పిట్రోడా తెలిపారు. తెలియని మొబైల్ నెంబర్, మెయిల్ నుంచి తన పేరుతో ఎలాంటి మెసేజ్‌లు వచ్చినా వాటిని ఓపెన్ చేయొద్దని, వాటికి స్పందించొద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# ఇక ఇండియా కూటమి సంగతి అంతేనా.. కాంగ్రెస్‌కి 'హ్యాండ్'




న్యూఢిల్లీ,2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఒకింత బీజేపీని అడ్డుకోగలిగింది . కానీ, అధికారంలోకి రాకుండా ఆపలేకుండా పోయింది.కూటమిగా బీజేపీ వ్యతిరేక పక్షాలు కాస్త సక్సెస్ అయినట్లే కనిపించింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ 10 ఏళ్ల తర్వాత ప్రతిపక్ష హోదా దక్కించుకోవడం ఊరటనిచ్చే అంశం. కాంగ్రెస్ గత వైభవాన్ని దక్కించుకుంటుందని అంతా రాజకీయ విశ్లేషకులు, మీడియా కథనాలు అంచనా వేశాయి. తీరా.. షరా మమూలే అన్న రీతిలో కాంగ్రెస్ పరాజయాలు కంటిన్యూ అవుతున్నాయి. కాంగ్రెస్ తో పాటు దాని మిత్రపక్షాలు కూడా ఘోర పరాజయాలను మూటకట్టుకున్నాయి.హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు అంతా కాంగ్రెస్‌దే అనుకున్నారు. తీరా ఫలితాలు మాత్రం భిన్నంగా వచ్చాయి. వారి ఓవర్ కాన్ఫిడెన్స్ వారిని ముంచిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. బీజేపీ మూడోసారి ఘన విజయం సాధించింది. ఇక మహారాష్ట్ర ఎన్నికల్లో అయితే, మేజర్ పార్ట్‌నర్‌గా ఉన్న కాంగ్రెస్ సత్తా చాటలేకపోయింది. 288 స్థానాలు ఉన్న అసెంబ్లీలో 233 స్థానాలను బీజేపీ కూటమి గెలుచుకుంది. కాంగ్రెస్ 100కి పైగా స్థానాల్లో పోటీ చేసినా కేవలం 16 స్థానాలకు మాత్రమే సంపాదించింది. ఇక జార?ండ్ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచినప్పటికీ, అది పూర్తిగా జార?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం), సీఎం హేమంత్ సోరెన్ ఖతాల్లో పడిపోయింది. కాంగ్రెస్ సొంత బలం కన్నా జేఎంఎం బలంలోనే గెలిచిందనేది సత్యం. ఎన్నికల్లో మేజర్ పార్టీగా ఉండీ, దానికి తగ్గట్లుగా ఫలితాలు ఉండకపోవడంపై ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు కాంగ్రెస్‌ని విమర్శిస్తున్నాయి.

ఇండియా కూటమిలో బీటలు..

ఈ నేపథ్యంలోనే ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ పనితనంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కొక్కరుగా మిత్రపక్షాలు 'హ్యాండ్' ఇస్తున్నాయి. ఇండియా కూటమి నేతృత్వాన్ని మమతా బెనర్జీ తీసుకోవాలనే ఒక వాదన వినిపిస్తోంది. ఇందుకు తాను సిద్ధమని ఆమె ఇప్పటికే ప్రకటించింది. సమాజ్‌వాదీ, ఉద్ధవ్ ఠాక్రే శివసేన, ఆర్జేడీ, ఎన్సీపీ శరద్ పవార్,తృణమూల్ కాంగ్రెస్,ఆప్ ఇలా ప్రతీ పార్టీ కూడా కాంగ్రెస్ నాయకత్వాన్ని,రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ మాత్రం ఈ పరిణామాలను వ్యతిరేకిస్తూనే ఉంది.

పార్టీల అభిప్రాయాలు ఏంటి..?

ఆర్జేడీ:తేజస్వీ యాదవ్ పార్టీ ఆర్జేడీ కూడా ఇండియా కూటమిలో తన అభిప్రాయాన్ని చెప్పింది. కూటమిని నడిపించే చొరవ లాలూ ప్రసాద్ యాదవ్‌కి ఉందని ఆర్జేడీ అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారీ తెలిపారు. ఇండియా కూటమి రూపశిల్పి లాలూ అని చెప్పారు.

సమాజ్‌వాదీ పార్టీ:సమాజ్ వాదీ పార్టీ ఇప్పటికే కాంగ్రెస్ తీరుపై గుర్రుగా ఉంది. ఇండియా కూటమిని నడిపించే సమర్థవంతమైన వ్యక్తి మమతా బెనర్జీ అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది.

సీపీఐ:కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా అన్నారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల మాట విని ఉంటే, ఈ రోజు వేరే ఫలితాలు వచ్చేవని చెప్పారు.

ఎన్సీపీ శరద్ పవార్:పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటనపై సుప్రియా సూలే మాట్లాడారు. మమతా బెనర్జీ ఇండియా కూటమిలో అంతర్భాగం. ఆమె దేశంలో గొప్ప నాయకురాలు. ఆమె నాయకత్వం వహించాలనునకుంటే వారికి మద్దతు ఇస్తాం.

శివసేన-ఠాక్రే:మమతా అభిప్రాయం మాకు తెలుసు. ఆమె కూటమిలో ప్రధాన భాగస్వామి కావాలని మేము కోరుకుంటున్నాము. త్వరలో ఆమెని కలవడానికి కోల్‌కతా వెళ్తామని సంజయ్ రౌత్ చెప్పారు.

ఆప్:ఆప్ ఇప్పటికే కాంగ్రెస్‌తో అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తోంది. వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని స్పష్టం చేసింది.

కాంగ్రెస్ ఏం చెబుతోంది..?

కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ మమతా నాయకత్వాన్ని వ్యతిరేకించారు. నాయకత్వం అనేది కూటమి ద్వారా నిర్ణయించబడుతుంది. కూటమిలో ఏ నిర్ణయమైనా ఏకగ్రీవంగా తీసుకోబడుతుంది. ఏ ఒక్క పార్టీ నిర్ణయం కాదు. కూటమిలో 17-18 పార్టీలు ఉన్నాయి. ఏ నిర్ణయమైనా ఏకాభిప్రాయంతోనే తీసుకుంటారు.

# తెలంగాణ కొత్త బీజేపీ అధ్యక్షుడు ఆయనేనా..?




హైదరాబాద్, తెలంగాణ బీజేపీకి కొత్త నాయకుడు వస్తున్నారా.. నూతన బాస్ వస్తున్నారని ప్రస్తుత లీడర్‌ను క్యాడర్ లైట్ తీసుకుంటుందా? ప్రస్తుత అధ్యక్షుడిగా కొనసాగుతున్న కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా బిజీగా ఉండటంతో.. తామేం చేసినా అడిగేవారు లేరని కమలం పార్టీ నేతలు అనుకుంటున్నారా..? తెలంగాణ కాషాయదళానికి రథసారధిగా బాధ్యత వహించేదేవరు? రాష్ట్ర కమలవనంలో ఏం జరుగుతోంది.తెలంగాణ బీజేపీలో నేతల తీరు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఆ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి.. ఓ వైపు కేంద్రమంత్రిగా.. ఇంకోవైపు పార్టీ రథసారధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొన్నటి వరకూ కశ్మీర్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించి.. బిజీబిజీగా గడిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని పార్టీ నేతలపై ఆయన సరైన ఫోకస్ పెట్టడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయట. దీంతో%ొ% ఇటు క్యాడర్‌తో పాటు.. అటు.. లీడర్స్ కూడా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని లైట్ తీసుకొంటున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. అందుకే రాష్ట్ర నాయకత్వ నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు.. ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు దుమ్మా కొడుతున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి.పార్టీ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి నేతృత్వంలో కొన్ని కార్యక్రమాలు నిర్వహించినా.. అందులో పాల్గొనే వారి సంఖ్య తక్కువగా ఉండటం కమలనాథుల్లో ఆందోళన కలిగిస్తోందట. కేసీఆర్ పాలన వైఫల్యాలను ఎండగడుతూనే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల వైఫల్యాలపై పోరాటాలు చేస్తున్నా.. కిషన్ వెంట వచ్చేవారు నానాటికీ తక్కువ అవుతున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. హైడ్రా, మూసీ ప్రక్షాళనతోపాటు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత వంటి అంశాలపై కీలక సమావేశాల్లో పార్టీ నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు దుమ్మా కొడుతున్న తీరు.. కమలం పార్టీ చర్చనీయాంశంగా మారిందట.రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి మరో గౌరవం కూడా ఉందట. తప్పు చేసిన నేతలను ఆయన కనీసం మందలించే స్వభావి కాదనే పొగడ్తలూ ఉన్నాయి. కానీ.. గ్రౌండ్‌లెవల్‌లో మాత్రం.. చేసేవి చేస్తుంటారనే విమర్శలూ ఉన్నాయి. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలనే క్రమశిక్షణ కమిటీ నివేదికలనూ అందరి ముందు పక్కన పెట్టేస్తారట. కానీ.. చేసేవి తెలియకుండా చేసేస్తారనే టాక్ ఉంది. అలా అని.. పని చేసిన కార్యకర్తలను ప్రశంసించి వెన్నుతట్టి ప్రోత్సహించిన సందర్భాలు కూడా తక్కువేనని చర్చ.. కింది స్థాయి క్యాడర్‌లో ఉందట. తెలంగాణ బీజేపీ సారథిగా కిషన్ రెడ్డి.. నేతలను, క్యాడర్‌ను సర్దిచెప్పి పనిచేయించుకుని వదిలించుకుంటారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దూకుడుగా ముందుకు వెళ్తున్న యువమోర్చా, మహిళా మోర్చా నేతలను సైతం తన అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు చేయవద్దని సూచించినట్టుగా పార్టీలోనే చర్చ సాగుతోంది. దీంతో అధ్యక్షుడి తీరుపై కొందరు బహిరంగంగానే చర్చించుకుంటున్నారనే టాక్ నడుస్తోంది.ముఖ్యంగా కిషన్‌రెడ్డి వ్యవహారంలో యువనేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజల్లో పేరు తెచ్చుకోవాలంటూ వివిధ కార్యక్రమాలు, పార్టీ తరపున పోరాటం చేయాల్సిన సమయంలో తమను ఎదగనివ్వటం లేదనే కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. మొన్నటి వరకూ తెలంగాణలో బలంగా ఉన్న పార్టీ.. వీక్ కావడానికి ఇలాంటి నిర్ణయాలే కారణమనే వాదనలూ వినిపిస్తున్నాయి. దక్షిణాదిలో తెలంగాణపై కేంద్ర నాయకత్వం దృష్టి సారించినా.. జనంలోకి వెళ్లే అవకాశం రావటం లేదని కొందరు భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో పార్టీ క్యాడర్‌ను ఉత్సాహపరిచేందుకు ప్రధాని మోడీ కూడా రంగంలోకి దిగారు. తెలంగాణలోని కీలక నేతలతో సమావేశమై.. దిశానిర్దేశం చేశారు. ఇక్కడ వరకూ బాగానే ఉన్నా.. టీబీజేపీ చీఫ్ సరైన గౌడైన్స్ ఇవ్వటం లేదని కొందరు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారట.లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని.. క్యాడర్‌లో జోష్ ఉన్నా, అందుకు రాష్ట్ర నాయకత్వ తీరు నిరుత్సాహ పరుస్తోందని కొందరు ఆరోపిస్తున్నారట. గతంలో బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి ఉన్న ఫలంగా తప్పించి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించడంపైనా సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. అందులో భాగంగానే రాష్ట్ర బీజేపీకి కొత్త బాస్ రాబోతున్న తరుణంలో.. కిషన్‌రెడ్డిని, ఆయన లీడర్ షిప్‌ను పార్టీ నేతలతో పాటు, క్యాడర్ కూడా లైట్ తీసుకుంటుందనే చర్చ జరుగుతోంది.మరికొన్ని రోజుల్లో రాష్ట్ర బీజేపీకి కొత్త రథసారథి రానున్నారు. ఇప్పటికే సంస్థాగత ఎన్నికల ప్రక్రియా మొదలైంది. వచ్చే నెలాఖరు లేదా కొత్త సంవత్సరం మొదటి వారానికి కొత్త అధ్యక్షుడు ఎవరనే స్పష్టత రానుంది. అతికొద్ది సమయంలో కిషన్ రెడ్డి నేతల పట్ల కఠినంగా వ్యవహరించి.. పార్టీని గాడిలో పెడతారా.. క్రమశిక్షణ కమిటీ సిఫార్సులను అమలు చేస్తారా..? పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చి తన మార్క్ చూపించుకుంటారా లేదా అనే అంశం ఉత్కంఠగా మారింది. లేకుంటే మౌనంగానే ఉండి.. కొత్త అధ్యక్షుడికి మరింత బాధ్యతలు అప్పగిస్తారా అనేది రాష్ట్రరాజకీయల్లో ఆసక్తిగా మారింది.తెలంగాణ పరివార్ క్యాడర్ అంతా.. త్వరలోనే వచ్చే కొత్తసారథిపైనే ఆశలు పెంచుకుంటుందట. పార్టీని ఉరకలు పెట్టించే సారథి కోసం బీజేపీ హైకమాండ్ అన్వేషణ కొనసాగిస్తోందట. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడి ఎన్నికకు సందిగ్ధతకు తెర దించుతూ.. కొత్త కమలఅధిపతిని ప్రకటించే ఛాన్స్ ఉందనే చర్చ సాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని భావిస్తున్న పరివార్ పార్టీ లక్ష్యాలు.. ఏ మేరకు నెరవేరతాయో చూడాలి. దీంతో పాటు కొత్త బాధ్యతలు తీసుకునే వ్యక్తికి ఇద్దరు కేంద్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, క్యాడర్.. ఏ మేరకు సహకరిస్తారో చూడాలి.

# బాబ్రీ మసీదు అడుగున ఏ రామమందిరం లేదు.. జస్టిస్ నారిమన్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 అంటే బ్లాక్ ఫ్రైడే. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు విధ్వంసం జరిగింది. ఈ సందర్భంగా బాబ్రీ మసీదు వివాదంపై సుప్రీంకోర్టు తీర్పుకు సంబంధించి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నారిమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.సెక్యులరిజమ్ మరియు భారత రాజ్యాంగం అంశంపై నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.2019లో బాబ్రీ మసీదు వివాదంపై సుప్రీంకోర్టు తుది తీర్పు వెల్లడించింది. ఛీఫ్ జస్టిస్ రంజన్ గగోయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం అయోధ్యలోని వివాదాస్పద 2.77 ఎకరాల భూమిని రామ మందిరం నిర్మాణం కోసం అప్పగిస్తూ తీర్పు ఇచ్చింది. రామమందిరం నిర్మాణం పూర్తయి ప్రారంభం కూడా జరిగిపోయింది. అయితే సెక్యులరిజమ్ మరియు భారత రాజ్యాంగం అంశంపై నిర్వహించిన ఓ కారక్రమంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ఎఫ్ నారిమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబ్రీ మసీదు వివాదంపై సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఆయన తన అసమ్మతి వ్యక్తం చేశారు. సెక్యులరిజం సిద్ధాంతాల ప్రకారం న్యాయం లభించలేదని చెప్పారు. వివాదాస్పద స్థలంలో రామమందిర నిర్మాణానికి అనుమతివ్వడం న్యాయ ప్రక్రియలో అతిపెద్ద పరిహాసంగా ఆయన అభివర్ణించారు.

బాబ్రీ మసీదు కింద ఏ రామ మందిరం లేదు

వాస్తవానికి బాబ్రీ మసీదు అడుగున ఏ రామ మందిరం లేదని సుప్రీంకోర్టు కూడా అంగీకరించిందని, కానీ తీర్పు మాత్రం అందుకు విరుద్ధంగా ఇచ్చిందన్నారు. ముందు ప్రభుత్వం నియమించిన లిబ్రహాం కమిటీ 17 ఏళ్లు నిద్రావస్థలో ఉండి 2009లో ఓ నివేదిక ఇచ్చిందని జస్టిస్ ఆర్ఎఫ్ నారిమన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన 1994లోని ఇస్మాయిల్ ఫారూఖీ వర్సెస్ భారత ప్రభుత్వం తీర్పును ఉదహరించారు. ఈ తీర్పు ప్రకారం 67 ఎకరాల భూమి ఆక్రమణను సక్రమంగా తేల్చగా జస్టిస్ అహ్మది మాత్రం ఇది చట్టానికి, సెక్యులరిజానికి వ్యతిరేకమని చెప్పారని గుర్తు చేశారు.

2019 రామ జన్మభూమి తీర్పు

రామ జన్మభూమిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తుది తీర్పును ప్రస్తావించారు. ఇందులో అప్పటి ఛీఫ్ జస్టిస్ రంజన్ గగోయ్ అధ్యక్షతన సుప్రీంకోర్టు 5 మంది న్యాయమూర్తులు ఏకగ్రీవంగా వివాదాస్పద 2.77 ఎకరాల భూమిని రామ జన్మభూమికి అప్పగిస్తూ తీర్పు ఇచ్చారు. సున్నీ వక్ఫ్ బోర్డుకు మసీదు నిర్మాణం కోసం 5 ఎకరాలు ప్రత్యామ్నాయ భూమిని అప్పగించారు. 1992లో మసీదు విధ్వంసంతో రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందని కూడా కోర్టు విశ్వసించింది. 1857 నుంచి 1949 వరకూ ముస్లింలు ఆ స్థలంలో నమాజు చేసేవారని కోర్టు నమ్మినట్టుగా ఆ తీర్పులో ఉందని జస్టిస్ నారిమన్ చెప్పారు. అయినా



సరే మొత్తం స్థలాన్ని హిందూవులకు అప్పగిస్తూ తీర్పు ఇవ్వడం అంటే న్యాయ ప్రక్రియలో పెద్ద పరిహాసమన్నారు.బాబ్రీ మసీదు నిర్మాణం 1528లో జరిగిందని అప్పట్నించి ఇది మసీదుగా ఉనికిలో ఉందని జస్టిస్ నారిమన్ చెప్పారు. కానీ 1853లో తొలిసారి వివాదం చోటుచేసుకుందని గుర్తు చేశారు. 1858లో ఈస్ట్ ఇండియా కంపెనీ నుంచి బ్రిటీషు ప్రభుత్వం అధికార బదిలీ జరగగానే మసీదు లోపల బయట ఓ గోడ నిర్మించారన్నారు. అప్పట్నించి గోడకు లోపలి భాఘంలో ముస్లింలు నమాజు చేసుకుంటుంటే, బయటి భాగంలో హిందూవులు పూరజలుచేసుకునేవారన్నారు. 1949 వరకూ ఇదే కొనసాగింది. కానీ 1949లో కొంతమంది మసీదులో చొరబడి విగ్రహాలు అమర్చారని ఆ తరువాత ముస్లింల నమాజులు ఆగిపోయాయని జస్టిస్ నారిమన్ వివరించారు.2003లో భారత పురావస్తు శాఖ సమర్పించిన నివేదికను కూడా జస్టిస్ నారిమన్ ప్రస్తావించారు. వివిధ మతాలకు సంబంధించిన పురావస్తు అవశేషాలు లభ్యమైనట్టుగా నివేదికలో ఉందన్నారు. ఇందులో శైవం, బౌద్ధం, జైన మతాల సంస్కృతి అనవాళ్లున్నాయి. బాబ్రీ మసీదు అడుగున ఏ రామమందిరం లేదని సుప్రీంకోర్టు నమ్మిందని ఆయన చెప్పారు. అయినా సరే 1857 నుంచి 1949 వరకూ వివాదాస్పద స్థలంపై ముస్లింలకు ప్రత్యేక అధికారం లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందన్నారు. ఈ స్థలంలో హిందూ వర్గం చట్టాన్ని ఉల్లంఘించినందున ఎలాంటి ఏకపక్ష వాదన మంచిది కాదని కూడా కోర్టు తెలిపిందన్నారు.ప్రతిసారీ హిందూవర్గాలు చట్టాన్ని ఉల్లంఘించాయని అయినా సరే మసీదు పునర్మిర్మాణం చేయకుండా ప్రత్యామ్నాయ స్థలం ఇచ్చారని జస్టిస్ నారిమన్ చెప్పారు. లౌకికవాదంతో న్యాయం అందించడంలో వైఫల్యం చెందినట్టేనన్నారు. సుప్రీంకోర్టు తీర్పులో లౌకికత్వాన్ని పట్టించుకోలేదన్నారు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం ఇది న్యాయ ప్రక్రియకే పరిహాసమన్నారు. ఆఖరికి బాబ్రీ మసీదు విధ్వంసం కేసులో నిందితులందర్నీ విడిచిపెట్టేశారన్నారు.

# రాములమ్మ రాజకీయ అడుగులు తడబడ్డాయా..? తప్పుకున్నారా..?



హైదరాబాద్,ఆమె యాక్టర్ కమ్ పొలిటిషియన్.. నాడు ఎన్నో హిట్ మూవీస్ చేశారు. ఆ తర్వాత పొలిటికల్‌గా రాణించారు. ఎందుకో ఆమె ఈ మధ్య పెద్దగా కనిపించడం లేదు. అటు సినిమాల్లోనూ ఇటు రాజకీయాల్లోనూ ఆమె సైలెంట్ అయ్యారు. దీంతో ఆమె రాజకీయ అడుగులు తడబడ్డాయా ? సినిమాల్లో సెకండ్ ఇన్నింగ్స్ కలిసిరావడం లేదా ? గాడ్ ఫాదర్స్ లేకపోవడంతోనే ఆమె స్ట్రగుల్స్ ఫేస్ చేస్తున్నారా ? అన్న చర్చ మొదలైంది.ప్రతిఘటన.. కర్తవ్యం.. రాములమ్మ.. ఇలా ఎన్నో హిట్ మూవీల్లో నటించి మాస్ ఇమేజ్ తెచ్చుకున్న విజయశాంతి.. ఈ మధ్య ఎక్కడా కనిపించడం లేదు. సరిలేరూ నీకేవ్వరూ చిత్రంతో సినిమాల్లో సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టినా.. ఆ తర్వాత మాయమైపోయారు. సినిమాల్లో సక్సెస్ ఫుల్ గా రాణించినా.. పొలిటికల్‌గా మాత్రం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. ఎదుర్కొంటున్నారు కూడా..!సినిమా రంగంలో మంచి హవా కొనసాగుతున్న రోజుల్లోనే పొలిటికల్ అరంగ్రేట్ చేసి, భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ జాతీయ నేత ఎల్.కే.అద్వానీకి దగ్గరగా పనిచేశారు. అద్వానీ రథయాత్రల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో భాగంగా బీజేపీకి గుడ్ బై చెప్పారు. తల్లి తెలంగాణ పార్టీ స్థాపించి ప్రత్యేక రాష్ట్రం కోసవ పోరాటం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీని అప్పటి టీఆర్ఎస్‌లో విలీనం చేశారు. కేసీఆర్ స్వయంగా విజయశాంతిని పదో చెల్లిగా అభివర్ణించారు.అప్పటి టీఆర్ఎస్ నుంచి మెదక్ లోక్‌సభ సభ్యురాలుగా విజయం సాధించారు. తెలంగాణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టిన సందర్భంలో ఆమె బీఆర్ఎస్ నుంచి లోక్‌సభలో ఉన్న ఏకైక ఎంపీ. ఆ తర్వాత కేసీఆర్.. ఆమెను పార్టీ నుంచి పక్కన పెట్టారు. వెంటనే విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. 2018 ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. మళ్లీ పొలిటికల్ గా మళ్లీ టర్న్ తీసుకున్నారు. 2019 ఎన్నికలు ముగిసిన వెంటనే.. మళ్లీ బీజేపీ గూటికి చేరుకున్నారు విజయశాంతి. మునుగోడు ఉప ఎన్నిక ముందు వరకు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా బాధ్యతలు నిర్వర్తించారు. మునుగోడు ఉప ఎన్నిక ముగిసిన వెంటనే%ొ% ఆమె మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు.హస్తం పార్టీలో చేరిన తర్వాత ఆమెకు పెద్దగా ప్రయారిటీ మాత్రం దక్కలేదు. పార్టీ నేతలు ఆమెను ఎవరూ పట్టించుకున్న దాఖలాలు కూడా లేవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన కొత్తలో సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో ట్విట్లు చేస్తూ.. నేనున్నాను అని గుర్తు చేస్తూ ఉండేది. ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరూ ఆమెను పట్టించుకోవడం లేదట. దీంతో రాములమ్మది రాజకీయ అధ్యాయం ముగిసినట్లేనా ? అన్న చర్చ పార్టీలో నడుస్తోంది. పార్టీలు తరచూ మారడం ఆమెకు పెద్ద మైనస్ గా మారినట్లు చెప్పుకుంటున్నారు. రాజకీయాల్లో అడుగులు తడబడితే ఎలా ఉంటుందో చెప్పడానికి విజయశాంతి బెస్ట్ ఎంగ్జాపుల్ అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

### హయత్‌నగర్‌లో అంబులెన్స్ చోరీ

హైదరాబాద్: హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్‌లో 108 అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్‌చల్ చేశాడు. హయత్‌నగర్‌లోని ఓ దవాఖాన వద్ద ఆపి ఉన్న 108 అంబులెన్స్‌ను చోరీ చేసి పరారయ్యాడో దొంగ. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. ఈ క్రమంలో చిట్యాల వద్ద పట్టుకునేందుకు ప్రయత్నించగా ఏఎస్ జాన్ రెడ్డి వ్యక్తిని ఢీకొట్టి పారిపోయాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద గేటును ఢీకొట్టి వేగంగా దూసుకెళ్లాడు. అయితే సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద రోడ్డుపై లారీలు అడ్డంగా పెట్టిన పోలీసులు..చివరికి దొంగను పట్టుకున్నారు.నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్టు గుర్తించారు. కాగా,జాన్‌రెడ్డి తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

# బంగ్లాదేశ్‌లో మరో ఇస్కాన్ సెంటర్‌కు నిప్పు..




ఢాకా: పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ దేవాలయాలపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా మరో ఇస్కాన్ కేంద్రానికి దుండగులు నిప్పుపెట్టారు. అందులోని దేవుడి విగ్రహాలను ధ్వంసం చేశారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా జిల్లాలో ఈ సంఘటన జరిగినట్లు ఇస్కాన్ కోల్‌కతా వైస్ ప్రెసిడెంట్ రాధారామన్ దాస్ తెలిపారు. శనివారం తెల్లజామున 2-3 గంటల సమయంలో నామ్‌హట్టాలో ఇస్కాన్ కేంద్రం పరిధిలోని రాధా కృష్ణ దేవాలయం, మహాభాగ్య లక్ష్మీ నారాయణ ఆలయానికి దుండగులు నిప్పు పెట్టినట్లు తెలిపారు. ఆలయం పైకప్పులను తొలగించి లోపల పెట్రోల్ పోసి నిప్పంటించారని చెప్పారు. ఈ విగ్రహాలతోపాటు ఇతర వస్తువులు మంటల్లో కాలి ధ్వంసమయ్యాయని ఎక్స్‌పోస్ట్‌లో పేర్కొన్నారు.కాగా, బంగ్లాదేశ్‌లోని ఇస్కాన్ కేంద్రాలపై దాడులు కొనసాగుతున్నాయని రాధారామన్ దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆ దేశంలోని తాత్కాలిక ప్రభుత్వం దృష్టికి ఈ దాడుల విషయంపై ఎలాంటి ఫలితం కనిపించలేదు. తమ ఆవేదన తగ్గించేందుకు, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం, పోలీసులు ఏమీ చేయడం లేదని చెప్పారు.

### పరవాడ ఫార్మాసిటీలో మరో ప్రమాదం

అనకాపల్లి,అనకాపల్లి పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ విజయశ్రీ ఆర్గానిక్స్ లో ప్రమాదం జరిగింది. ఏఎన్ఎఫ్ బ్లాక్ లో కెమికల్స్ దించుతున్న సమయంలో ప్రమాదం సంభవించింది. డ్రయర్ లో ఉన్న ప్రోడక్ట్ ను బయటికి తీసే ప్రయత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా కెమికల్ పౌడర్ విధుల్లో ఉన్న ఇద్దరు కార్మికులపై కెమికల్ పడింది. ఇద్దరు కార్మికులకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదం జరిగిన

# వారం రోజుల్లో టీడీపీలో చేరుతున్నా : వాసిరెడ్డి పద్మ



అమరావతి, వైసీపీ నుంచి తప్పుకున్న ఏపీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ (వాసిరెడ్డి పద్మ) టీడీపీలో చేరనున్నారు. శనివారం ఆమె పార్లమెంట్ సభ్యుడు కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడారు. మరో వారం రోజుల తరువాత టీడీపీలో జైన్ అవుతానని ప్రకటించారు.

సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోవడంతో అప్పటి నుంచి వైసీపీకి పద్మ దూరంగా ఉంటున్నారు. పార్టీ కోసం ప్రాణాలు పెట్టిన కార్యకర్తలు అవసరం లేదనుకునే జగన్.. గుడ్‌బుక్ పేరుతో మరోసారి మోసంచేయడానికి సిద్ధపడుతున్నారని. జగన్‌కు పార్టీని నడిపించడంలో, పరిపాలన చేయడంలో బాధ్యత లేదని, సమాజం పట్ల అంతకన్నా బాధ్యత లేదని తెలుస్తోంది.మరో వైపు వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి ఆళ్లనాని (అల్లనాని) కూడా టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. అయితే నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణుల నుంచి వ్యతిరేకత వస్తుండడంతో టీడీపీ అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తుంది.ఆళ్లననిని తీసుకుంటే జరుగబోయే పరిణామాల గురించి వాకబు చేస్తోంది. ఆళ్లనాని వ్యతిరేకిస్తున్న వారిని బుజ్జగించే పనులను నియోజకవర్గానికి చెందిన కీలక నేతకు బాధ్యతలు అప్పగించారు. నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు శాంతిస్తే ఆళ్లనాని రాక సులభతరం అవుతుందని.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com